
మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 44 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | శనివారం 15 ఫిబ్రవరి 2025 | వెల : 2-00




## అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లు

- కూటమి ప్రభుత్వ నిర్ణయం
- వివిధ స్థాయిల్లో బ్రాండ్ అంబాసిడర్లు
- నామినేషన్ పద్ధతిలో అర్హత, నైపుణ్యం ఆధారంగా నియామకం
- ఏడాది కాలానికి బ్రాండ్ అంబాసిడర్ల నియామకం

# తప్పు చేస్తే తప్పించుకోలేరు

- నేరస్తులు రాజకీయాల్లో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు
- రాజకీయ నేతల ముసుగులో ఉన్న నేరస్థులను ఏరిపారేయాలి: సీఎం చంద్రబాబు..
- స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివాళ్లనైనా ముంచేస్తారు
- బద్ధాన్ని పదేపదే చెప్పి అదే నిజమని నమ్మించాలనేది వారి తాపత్రయం
- అమరావతిలో టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం



**స్వర్ణసాగరం అమరావతి**

రాజకీయ నేతల ముసుగులో నేరస్థులు ప్రజాస్వామ్యానికే పెనుముప్పుగా మారారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అన్నారు. ఏపీలో గత ఐదేళ్లపాటు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తులు ఇప్పుడు కొత్తదారులు వెతుక్కుంటున్నారని ఆయన మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న పార్టీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు. ఏపీలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు, అలాగే టీడీపీ కార్యకర్తల సంక్షేమంపై పార్టీ నేతలతో ఆయన ప్రధానంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. నేరస్తులు రాజకీయాల్లో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని వ్యాఖ్యానించారు. ఐదేళ్లు - మిగతా3లో

## ఢిల్లీ సీఎం ఎంపికలో సర్‌ప్రైజింగ్ నిర్ణయం!



- మూడు దశాబ్దాల తర్వాత బీజేపీ అధికారం కైవసం
- ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో తొందరపాటు పనికి రాదానే భావనలో బీజేపీ
- సుదీర్ఘ కాలం తర్వాత దక్కిన అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలనుకుంటోంది.
- ఢిల్లీ కోసం ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములాను బీజేపీ తెరపైకి తెస్తోంది.



## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్రానికి లేదు

- విశాఖ స్టీల్ ప్లాంట్ పై కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ
- చంద్రబాబు, లోకేశ్ కృషి వల్ల ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందన్న కేంద్ర సహాయ మంత్రి

**స్వర్ణసాగరం విశాఖ**

విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి లేదని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు. కొన్ని కారణాల వల్ల స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉందని చెప్పారు. దేశంలోనే అత్యున్నతమైనది విశాఖ స్టీల్ ప్లాంట్ అని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం ఏపీ ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని చెప్పారు. ముఖ్యమంత్రి - మిగతా3లో

# దేశంలోనే ఇ-స్పోర్ట్స్‌కు కేంద్రంగా ఏపీ

- సీఎం చంద్రబాబు సారథ్యంలో క్రీడాంధ్రప్రదేశ్ సాకారం దిశగా అడుగులు
- కేంద్ర కార్మిక ఉపాధి క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**స్వర్ణసాగరం డిల్లి**

సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో క్రీడాంధ్రప్రదేశ్ సాకారం దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా ఢిల్లీకి వెల్లిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా,యువజన,క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కేంద్రమంత్రి మాండవీయను కలిసి పూల బొకేతో సత్కరించారు. అనంతరం రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ..ఇప్పటికే అత్యుత్తమ నూతన క్రీడా పాలసీ, క్రీడా యాప్ ఆవిష్కరణ వంటి అంశాలు కూటమి ప్రభుత్వం హయంలో - మిగతా3లో



## ప్రధాని మోదీకి ఎలాన్ మస్క్ గిఫ్ట్

- హెక్సాగ్నల్ సిరామిక్ హీట్ షీల్డ్ టైల్స్‌ను ప్రధాని మోదీకి ఎలాన్ మస్క్ అందజేశారు.
- 2024 అక్టోబర్ 13, స్టార్‌షిప్ ఫ్లైట్ టెస్ట్ 5 అని అక్షరాలు ముద్రితమై ఉన్నాయి.
- అంతరిక్షం, సాంకేతిక, ఆవిష్కరణ తదితర అంశాలపై చర్చించాం
- ఎలాన్ మస్క్‌తో సమావేశం మంచిగా జరిగింది
- ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోదీ

# అధికారముందనే అహంకారమా?

- వంశీ అరెస్ట్‌పై వైఎస్ జగన్ ఫైర్
- గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్
- తీవ్ర అధికార దుర్వినియోగంతో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అక్రమ అరెస్టులు చేస్తూ.. అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారు



**స్వర్ణసాగరం గుంటూరు**

రాష్ట్రంలో చట్టానికి, న్యాయానికి చోటు లేకుండా పోయిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర అధికార దుర్వినియోగంతో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అక్రమ అరెస్టులు చేస్తూ.. అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని కూటమి ప్రభుత్వంపై మండిడ్డారు. మాజీ ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ అరెస్ట్, కొఠారు అబ్బయ్య చౌదరిపై పెట్టిన అక్రమ కేసు వ్యవహారంపై తాజాగా ఆయన స్పందించారు. వంశీ విషయంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కార్ వ్యవహరిస్తున్న తీరు అత్యంత అన్యాయంగా ఉంది. గన్నవరం కేసులో తనపై టీడీపీ వారు ఒత్తిడి తెచ్చి, తప్పుడు కేసు పెట్టించారంటూ సాక్షాత్తూ జడ్జిగారి ముందు దళిత యువకుడు వాంగ్మూలం ఇచ్చి, అధికారపార్టీ కుట్రను బట్టబయలు చేస్తే, తమ బండారం బయటపడిందని, తమ తప్పులు - మిగతా3లో



## కొత్త సీఈసీ ఎంపికకు కసరత్తు

- 18న రాజీవ్ కుమార్ పదవీవిరమణ
- కొత్త సీఈసీ ఎంపిక ప్రక్రియ త్వరలోనే ప్రారంభం
- ఈనెల 17న సెలక్షన్ కమిటీ సమావేశమయ్యే అవకాశం
- సీఈసీగా 2022 మేలో రాజీవ్ కుమార్ నియమితులయ్యారు.

## ఈ దాడితో లబ్ధి పొందింది ఎవరు?



- బీజేపీ నుంచి ఇప్పటికీ సమాధానం లేదు: షర్మిల
- పుల్వామా ఘటనకు నేటితో ఆరేళ్లు
- అమర జవాన్లకు నివాళులు అర్పించిన షర్మిల
- పుల్వామా ఘటనపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము కేంద్రానికి లేదని విమర్శలు

**స్వర్ణసాగరం అమరావతి**

ఆరేళ్ల కిందట సరిగ్గా ఇదే రోజున (2019 ఫిబ్రవరి 14) పుల్వామాలో ఉగ్రదాడి జరిగి 40 మంది భారత జవాన్లు వీరమరణం పొందడం తెలిసిందే. నేడు దేశవ్యాప్తంగా పుల్వామా అమరవీరులకు సంతాపం తెలియజేస్తున్నారు. తాజాగా, ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల దీనిపై స్పందించారు. 2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా ఉగ్రదాడిలో వీరమరణం పొందిన 40 మంది జవాన్లకు ఘనంగా నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. ఆ జవాన్ల త్యాగాన్ని ఈ దేశం ఎన్నటికీ మరువదని పేర్కొన్నారు. "దేశ చరిత్రలో ఇదొక బ్లాక్ డే. ఈ దుర్ఘటన జరిగి ఆరేళ్లు అవుతోంది. ఈ దాడితో ఎక్కువగా లబ్ధి పొందింది ఎవరు? - మిగతా3లో

# ఢిల్లీ సీఎం ఎంపికలో సర్‌ప్రైజింగ్ నిర్ణయం!



దేశ రాజధాని రీజియన్‌లో దాదాపు.. మూడు దశాబ్దాల తర్వాత బీజేపీ అధికారం కైవసం చేసుకుంది. అయితే ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో తొందరపాటు పనికి రాదని భావిస్తోంది. ఇందుకు గత అనుభవాలతో పాటు ప్రస్తుత సామాజిక పరిస్థితులు కారణాలుగా తెలుస్తున్నాయి. ఈ క్రమంలోనే ఓ ప్యాకేజీల సర్‌ప్రైజ్‌లను ఇవ్వబోతుందని సంకేతాలు అందుతున్నాయి. ఢిల్లీకి 1991లో పాక్షిక రాష్ట్ర హోదా దక్కింది. 1993లో జరిగిన ఢిల్లీ తొలి ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. అయితే.. ఐదేళ్ల కాలంలో రాజకీయ ఒత్తిళ్లు, ప్రజల అసంతృప్తి నడుమ ముగ్గురు ముఖ్యమంత్రులను(మదన్ లాల్ ఖురానా, షాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్) మార్చాల్సి వచ్చింది. ఆపై అధికారం కోసం మళ్లీ ఇన్నేళ్లు ఎదురు చూడాల్సి వచ్చింది. ఈ తరుణంలో.. సుదీర్ఘ కాలం తర్వాత దక్కిన అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలనుకుంటోంది.

**సర్‌ప్రైజ్ తప్పదా?**

ఈ మధ్య గెలిచిన రాష్ట్రాల్లో సీఎం అభ్యర్థుల ఎంపిక విషయంలో బీజేపీ నిర్ణయాలు రాజకీయ వర్గాల అంచనాలను సైతం బోల్తా కొట్టించాయి. మధ్యప్రదేశ్‌కు మోహన్ యాదవ్, రాజస్థాన్‌కు భజన్ లాల్ శర్మ, ఛత్తీస్‌గఢ్‌కు విష్ణుదేవ్ సాయ్‌లను ఎంపిక చేయడమే ఇందుకు నిదర్శనం. ఇందులో.. రాజస్థాన్ విషయంలో ఏకంగా తొలిసారి ఎమ్మెల్యేగా నెగ్గిన భజన్ లాల్‌కు సీఎం పగ్గాలు ఇవ్వడం అప్పట్లో అందరినీ ఆశ్చర్యపరిచింది. దీంతో ఢిల్లీ విషయంలోనూ ఇలాంటి సర్‌ప్రైజ్ నిర్ణయం వెలువడే అవకాశం లేకపోలేదు.

**అదే ఫార్ములా!**

ఢిల్లీ కోసం ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములాను బీజేపీ తెరపైకి తెస్తోంది. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్‌లలో ఇదే పద్ధతిని అవలంభిస్తోంది. అలాగే.. ఢిల్లీని బీజేపీ మినీ ఇండియాగా భావిస్తోంది. బీజేపీ విజయంలో పంజాబీలు, సిక్కులు, పూర్వాంచలీస్, ఉత్తరాఖండీస్, వైశ్యాస్, జాట్.. ఇలా అన్ని వర్గాల ప్రజలు భాగమయ్యారని బీజేపీ భావిస్తోంది. కాబట్టి డిప్యూటీ సీఎంల ఎంపికలోనూ సామాజిక సమీకరణను ప్రముఖంగా పరిగణనలోకి తీసుకోవాలని భావిస్తోంది.

**రేసులో ఎవరంటే..**

ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ పేరు ఈ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. ఢిల్లీ బీజేపీ మాజీ ఛీఫ్‌లు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయలతో పాటు సీనియర్ నేతలు మంజిదర్ సింగ్ సిర్సా, పవన్ శర్మ, అశిష్ సూద్ మహిళా నేతలు రేఖా గుప్తా, శిఖా రాయ్ పేర్లు ప్రస్తావనకు వస్తున్నాయి. ఇక.. కొత్తగా ఎమ్మెల్యేలుగా నెగ్గిన కర్ణైయిల్ ?సింగ్, రాజ్‌కుమార్ భాటియా పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే.. హ్యాట్రిక్ ఎంపీ మనోజ్ కుమార్ తివారీ(సింగర్), కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రా పేరును సైతం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో జాతీయ నాయకత్వం ఇప్పటికే ఢిల్లీ బీజేపీ వర్గాలతో సంప్రదింపులు జరుపుతోంది. సీఎం రేసుతో పాటు కేబినెట్ కోసం పలువురి పేర్లతో కూడిన జాబితాను పరిశీలిస్తోంది. అవినీతి ప్రభుత్వంగా పేర్కొంటూ ఆప్‌ను బీజేపీ గద్దె దించింది. ఈ క్రమంలో సీఎం అభ్యర్థి విషయంలో కుల సమీకరణాలతో పాటు 'క్లీన్ ఇమేజ్'ను పరిగణనలోకి తీసుకుంటోందని సమాచారం. ప్రస్తుతం బీజేపీ అగ్రనేత, ప్రధాని మోదీ విదేశీ పర్యటనలో ఉ?న్నారు. ఆయన తిరిగి రాగానే బీజేపీ అగ్రనేతలతో సమావేశమై ఈ అంశంపై చర్చించనున్నారు. అలాగే.. సోమ, లేదంటే మంగళవారాల్లో బీజేఎల్పీ సమావేశం జరగనుంది. ఆ భేటీ తర్వాత సీఎం ఎవరనేదానిపై స్పష్టమైన ప్రకటన వెలుడే అవకాశం ఉంది. ఈ నెల 19 లేదంటే 20వ తేదీ ఢిల్లీ నూతన సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగే అవకాశాలు ఉన్నాయన్నది తాజా సమాచారం.

# అల్హాబాదియా ఇంటికి తాళం..రిక్త హస్తాలతో పోలీస్ టీమ్‌లు



**ముంబై:** యూట్యూబర్ రణవీర్ అల్హాబాదియా 'ఇండియా గాట్ లాటెంట్'లో చేసిన వ్యాఖ్యల వివాదం ముదురుతోంది. దర్యాప్తులో భాగంగా ముంబై, అసోం పోలీసులు శు క్రవారంనాడు అతని నివాసానికి వెళ్లారు. అయితే అతని ఇంటికి తాళం వేసి ఉన్నట్టు పోలీసు అధికారి ఒకరు తెలిపారు. "వర్సోవాలోని అల్హాబాదియా ఫ్లాట్‌కు ముంబై, అసోం పోలీస్ బృందాలు ఈరోజు ఉదయం వెళ్లాయి. తాళం వేసి ఉండటంతో రెండు టీమ్‌లు ఖర్ పోలీస్ స్టేషన్‌కు వెనుదిరిగి వచ్చేశాయి" అని పోలీసులు తెలిపారు. గురువారంనాడు ఖర్ పోలీస్ స్టేషన్ ముందు హాజరుకావాలని సమన్లు పంపినప్పటికీ ఆయన గైర్హాజర్ అయ్యారని, దీంతో శుక్రవారంనాడు హాజరుకావాలని రెండోసారి సమన్లు పంపామని చెప్పారు. తన నివాసంలోనే స్టేట్‌మెంట్ రికార్డు చేయాలని అల్హాబాదియా కోరారని, అయితే ఆయన అభ్యర్థనను నిరాకరించినట్టు తెలిపారు. 'ఇండియా గాట్ లాటెంట్'లో అశ్లీలాన్ని ప్రమోట్ చేస్తూ డిస్కషన్లు జరుగుతున్నాయంటూ అల్హాబాదియా సహా పలువురిపై గౌహతి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైనట్టు అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఫిబ్రవరి 11న తెలిపారు. బీఎన్ఎస్, ఐటీ యాక్ట్, ఇండీసెంట్ రిప్రజెంటేషన్ ఆఫ్ ఉమన్ (ప్రొహిబిషన్) యాక్ట్ 1986లోని వివిధ సెక్షన్లత సహా సైబర్ పీసీ కేసును గౌహతి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు నమోదు చేసినట్టు చెప్పారు. దర్యాప్తులో భాగంగా అసోం పోలీసుల బృందం బుధవారం ముంబై వచ్చింది. ఖర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీనియర్ పోలీసు అధికారులను కలుసుకుంది. కాగా, మహారాష్ట్ర సైబర్ సైతం ఈ కేసుకు సంబంధించి సుమారు 50 మంది స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. వీరిలో 'ఇండియా గాట్ లాటెంట్' షోకు హాజరైన పలువురు ఉన్నారు. అపూర్వ ముఖిజ అలియాస్ రెబల్ కిడ్, రణవీర్ అల్హాబాదియా మేనేజర్, నటుడు రఘురామ్ సహా ఏడుగురి వాంగ్మూలాన్ని ముంబై పోలీసులు రికార్డు చేశారు. వివాదంపై ఇప్పటికే అల్హాబాదియా క్షమాపణలు తెలిపారు. తన వ్యాఖ్యలు అనుచితంగా ఉన్నాయని ఒప్పుకున్నారు. అందులో అందులో ఎలాంటి హాస్యం లేదని, తాను చేసిన వ్యాఖ్యలను సమర్థించుకోవడం లేదని అన్నారు. తాను మరింత మెరుగ్గా పనిచేయాల్సిన అవసరాన్ని ఈ అనుభవం నేర్పిందని చెప్పారు. తనను క్షమించాలని వేడుకున్నారు. ఈ క్రమంలోనే తనపై వివిధ రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదైనందున వాటన్నింటినీ క్లబ్ చేయాలని కోరుతూ అల్హాబాదియా సుప్రీంకోర్టును శుక్రవారంనాడు ఆశ్రయించారు.

# గవర్నర్ పాలన వెనుక బీజేపీ వ్యూహం



**ఇంఫాల్ :** కుకి, మైతేయి వర్గాల మధ్య తీవ్రస్థాయిలో గొడవలు జరుగుతున్నాయి. ఈ రెండు వర్గాలు ఘర్షణ పడుతున్న నేపథ్యంలో వందలాది మంది చనిపోయారు. కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లింది.. కేంద్ర బలగాలు అక్కడ పహారా కాస్తున్నప్పటికీ శాంతిభద్రతలు ఇంకా అదుపులోకి రాలేదు.. దీంతోపాటు మణిపూర్ రాష్ట్రానికి మొన్నటిదాకా ముఖ్యమంత్రిగా పనిచేసిన బీరేన్ సింగఓ వర్గానికి కొమ్ముకొస్తున్నారని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ చెందిన ఎమ్మెల్యేలు కూడా అదే పల్లవి అందుకున్నారు. ఒకవేళ విశ్వాస పరీక్ష జరిగితే ఎమ్మెల్యేలు విప్ ను సైతం ధిక్కరించే ప్రమాదం ఉండడంతో.. బిజెపి అధిష్టానం రంగంలోకి దిగింది. దీంతో బీరేన్ సింగ్ రాజీనామా చేయక తప్పలేదు. ఇటీవల ఆయన తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కు అందజేశారు. దానికంటే ముందు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో ఆయన భేటీ అయ్యారు. అమిత్ షా సూచనలతోనే బీరేన్ సింగ్ రాజీనామా చేసినట్టు తెలుస్తోంది.. విశ్వాస పరీక్ష పెట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిన ఒకరోజు ముందుగానే.. బీరేన్ సింగ్ ఈ నిర్ణయం తీసుకోవడంతో మణిపూర్ రాజకీయాలలో అనూహ్య మార్పు చోటు చేసుకుంది. ఈ క్రమంలో తదుపరి సీఎం ఎవరు అనే విషయంపై సందిగ్ధత ఏర్పడింది. అయితే కొత్త ముఖ్యమంత్రిని నియమిస్తారని.. మణిపూర్ రాష్ట్రంలో నెలకొన్న అల్లకల్లోల పరిస్థితులను బిజెపి అధిష్టానం చక్క దిద్దుతుందని అందరూ భావించారు. కానీ గురువారం రాత్రి కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.

మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన విధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మణిపూర్ ముఖ్యమంత్రి ఇటీవల రాజీనామా చేసిన నేపథ్యంలో.. ఆ రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి 2023 నుంచి మణిపూర్ రాష్ట్రంలో ఘర్షణలు తీవ్రస్థాయిలో జరుగుతున్నాయి. మైతేయి, కుకీ వర్గాలు హోరాహోరీగా ఘర్షణ పడుతున్నాయి. అంతకంతకు హింస పెరుగుతున్న నేపథ్యంలో.. రెండు వర్గాల వారు చనిపోతున్న నేపథ్యంలో.. కేంద్రం రాష్ట్రపతి పరిపాలన విధిస్తూ నిర్ణయం తీసుకుంది.. రాష్ట్రపతి పరిపాలన విధించాలని గతంలోనే కాంగ్రెస్ డిమాండ్ చేసింది. విపక్షాలు కూడా పార్లమెంటు వేదికగా కేంద్ర ప్రభుత్వాన్ని ఇదే విషయంపై నిలదీశాయి. అయితే ఇన్ని రోజులకు కేంద్రం మణిపూర్ ప్రాంతంలో రాష్ట్రపతి పరిపాలన విధిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వం తీరును స్వాగతిస్తున్నాయి. ఇప్పటికైనా జన బాహుళ్య కోణంలో ఆలోచించారని.. ఇదే ఆలోచన ముందే చేసి ఉంటే మణిపూర్ అలా మండిపోయేది కాదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈశాన్య రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని ప్రతిపక్షాలు విజ్ఞప్తి చేస్తున్నాయి

## అమెరికా నుంచి భారత్‌కు అక్రమ వలస దారులు..

## ఈ సారి ఎంతమందంటే?

**వాషింగ్టన్ :** అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించే కార్యక్రమం అమెరికా నిర్విరామంగా కొనసాగిస్తోంది. ఇటీవల కొందరు భారతీయులను పంపించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మరో రెండు విమానాల్లో అక్రమ వలసదారుల్ని భారత్‌కు పంపనున్నట్లు సమాచారం. వీరందరూ ఫిబ్రవరి 15న అమృత్‌సర్‌కి రానున్నట్లు తెలుస్తోంది. . అమెరికాలో భారత అక్రమ వలసదారుల్ని గుర్తించింది. ఫిబ్రవరి 5న 104 మంది వలసదారుల్ని అమెరికా సైనిక విమానం అమృత్‌సర్‌కు తరలించింది. అక్రమ వలసదారుల అంశంపై విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ స్పందించారు. అమెరికాలో 487 మంది అక్రమ భారత వలసదారుల్ని గుర్తించింది. వారిని స్వదేశానికి తరలించేందుకు ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. ఇందులో భాగంగా ట్రంప్ ప్రభుత్వం మరింత మందిని భారత్‌కు పంపనుంది. ల మరోవైపు, అక్రమ వలసదారులను తీసుకొచ్చే విమానాలను అమృత్‌సర్‌లో దించడం విమర్శలు దారితీస్తోంది. పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పాల్ చీమా కేంద్రంపై విమర్శలు గుప్పించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పంజాబ్‌ను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు.

అమెరికాలో అక్రమ వలసలపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

అక్రమ వలసదారుల్ని తరలిస్తున్న విమానాలు అమృత్‌సర్‌లో దించడం ద్వారా కేంద్రం పంజాబ్‌ను అప్రతిష్టపాలు చేయాలనుకుంటోంది. హర్యానా లేదంటే గుజరాత్‌లో ఎందుకు దించకూడదు? అని ప్రశ్నించారు.

## ప్రధాని మోదీకి ఎలాన్ మస్క్ గిఫ్ట్



**వాషింగ్టన్ :** అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ పలువురు ప్రముఖులతో సమావేశమవుతోన్నారు. అందులోభాగంగా వాషింగ్టన్‌లోని బ్లెయిర్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోదీతో టెస్లా, స్పెస్ ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ఎలాన్ మస్క్ ప్రత్యేక గిఫ్ట్ ఇచ్చారు. హెక్సాగ్నల్ సిరామిక్ హీట్ షీల్డ్ టైల్స్‌ను ప్రధాని మోదీకి ఎలాన్ మస్క్ అందజేశారు. దీనిపై 2024 అక్టోబర్ 13, స్టార్‌షిప్ ఫ్లైట్ టెస్ట్ 5 అని అక్షరాలు ముద్రితమై ఉన్నాయి. ఈ సమావేశానికి ఎలాన్ మస్క్ తన భాగస్వామి షివోన్ జిలిస్ తోపాటు తన ముగ్గురు పిల్లల కలిసి వచ్చారు. ఈ సందర్భంగా ఎలాన్ మస్క్ పిల్లలకు సైతం ప్రధాని మోదీ బహుమతిగా నోబెల్ పురస్కార గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన ది క్రిసెంట్ మూన్, ఆర్కే నారాయణ్ రచించిన పుస్తకాలతోపాటు విష్ణు శర్మ రచించిన పంచతంత్రం పుస్తకాలు అందజేశారు. అందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాని నరేంద్ర మోదీ షేర్ చేశారు. అవీ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ట్రంప్ ప్రభుత్వంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ వ్యవహారాలను మస్క్ పర్యవేక్షిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే ఈ భేటీ అనంతరం ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ స్పందించారు. ఎలాన్ మస్క్‌తో సమావేశం మంచిగా జరిగిందన్నారు. ఈ సమావేశంలో అంతరిక్షం, సాంకేతిక, ఆవిష్కరణ తదితర అంశాలపై చర్చించామని తెలిపారు. సంస్కరణల దిశగా భారత్ చేస్తున్న ప్రయత్నాలు, కనీస ప్రభుత్వం – గరిష్ట పాలనతోపాటు వివిధ అంశాలపై మస్క్‌తో తాను మాట్లాడినట్లు ప్రధాని మోదీ తన పోస్ట్‌లో వివరించారు.

## కొత్త సీఈసీ ఎంపికకు కసరత్తు..

**న్యూఢిల్లీ:** ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఈనెల 18న రిటైర్ అవుతుడటంతో కొత్త సీఈసీ ఎంపిక ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది. ఈనెల 17న సెలక్షన్ కమిటీ సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ కమిటీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, లోక్‌సభలో విపక్ష నేత హోదాలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఉన్నారు. సీఈసీ, ఈసీ ఎంపికకు సంబందించిన కొత్త చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టడానికి ఒకరోజు ముందు సీఈసీ ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. సీఈసీగా 2022 మేలో రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. గత ఏప్రిల్–జూన్‌లో జరిగిన కీలకమైన లోక్‌సభ ఎన్నికలు, దశాబ్దం తరువాత జమ్మూకశ్మీర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ఆయన ఆధ్వర్యంలోనే జరిగాయి. 2022లో రాష్ట్రపతి ఎన్నికల నిర్వహణ, కర్ణాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలను సైతం నిర్వహించారు. చివరిసారిగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను ఇటీవల నిర్వహించారు. రాజీవ్ కుమార్ తన పదవీకాలంలో ప్రతిపక్షాల నుంచి.. ప్రధానంగా కాంగ్రెస్ నుంచి ఫిర్యాదులు ఎదుర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల విషయంలో బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విపక్షాలు ఆరోపించాయి. ఈవీఎంల వినియోగాన్ని నిలదీశాయి. లైవ్ ఓటింగ్ ట్రెండ్స్ పబ్లిష్ చేయడంలో ఈసీ తీవ్ర జాప్యం చేసిందంటూ హర్యానా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ఎలక్షన్ కమిషన్ పూర్తిగా బీజేపీకి లొంగిపోయిందని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ముందు ఆప్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణలను సీఈసీ స్వయంగా తిప్పికొట్టారు. ఈవీఎంలను ఎవరూ హ్యాక్ చేయలేరని, ఈసీ నిష్పాక్షికతను ఎవరూ వేలెత్తిచూపలేరని అన్నారు. రాజీవ్ కుమార్ ఇటీవల తన రిటైర్మెంట్ ప్లాన్స్ వివరిస్తూ, పదవి విరమణ అనంతరం హిమాలయాలకు వెళ్లి కొన్ని నెలలు అక్కడే ఉంటానని చెప్పారు. ఏకాంతం, స్వీయ అధ్యయనం కోసం తనకు కొంత సమయం కావాలని, ఇందుకోసం దూరంగా వెళ్తానని, అనవసర అంశాల నుంచి పూర్తి విముక్తి పొందుతానని చెప్పారు.

**వరుస ఎన్నికలు..**

కాగా, ఈ ఏడాది ద్వితీయార్థంలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా, వచ్చే ఏడాది బెంగాల్, తమిళనాడు, అసోం, కేరళ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. దీంతో కొత్త సీఈసీ ఎంపిక మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.


## విమానంలో సీటు వివాదం..

## డీఎంకే ఎంపీ-అన్నామలై

**చెన్నై:** తమిళనాడులో ఎయిర్‌ఇండియా విమానంలో సీటుపై రాజకీయం వేడెక్కింది. విమాన సీటు విషయంలో డీఎంకే,బీజేపీ మధ్య విమర్శల బాణాలు దూసుకెళ్లాయి. డీఎంకే ఎంపీ తంగపాండియన్ ఢిల్లీ నుంచి ఎయిర్‌ఇండియా విమానంలో చెన్నై రావాల్సి ఉంది. అయితే ఎయిర్ ఇండియా వారు ఆమె బిజినెస్ క్లాసు సీటును రద్దు చేసి ఎకానమి సీటు కేటాయించారు. ఈ వ్యవహారంపై ఎంపీ తంగపాండియన్ ఎక్స్(ట్విటర్)లో ఒక పోస్టు పెట్టారు. ఒక ఎంపీకే విమానంలో ఇలాంటి పరిస్థితి ఎదురైతే సామాన్యుల పరిస్థితేంటని ప్రశ్నించారు. తన విమాన టికెట్ తరగతిని ఎలా తగ్గిస్తారని ట్వీట్‌లో నిలదీశారు. దీనికి తమిళనాడు బీజేపీ నేత అన్నామలై స్పందించారు. ఎంపీ తంగపాండియన్‌కు అలా జరగాల్సింది కాదని అంటూనే ఆమెపై విమర్శలు గుప్పించారు. కేవలం విమానంలో టికెట్ తరగతిని తగ్గిస్తేనే ఇంత బాధపడుతున్నారు..డీఎంకే పాలనలో ప్రజల స్థాయి తగ్గిపోయిందని గుర్తుచేశారు. ఒక ఎంపీని నా పరిస్థితే ఇలా ఉంటే అని మాట్లాడడం మీ అధికార దర్పాన్ని, సంపన్న వర్గాల మనస్తత్వాన్ని సూచిస్తోందని మరో 'ఎక్స్' పోస్టులో ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## తలపతి విజయ్‌కి

## భద్రత పెంచిన కేంద్ర ప్రభుత్వం!



తమిళ స్టార్ నటుడు, ఇటీవలె రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన తలపతి విజయ్‌కి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక భద్రత కల్పిస్తూ ఆదేశలు జారీ చేసింది. విజయ్‌కి వై కేటగిరీ సెక్యురిటీని కేటాయించింది. ఈ వై కేటగిరీ సెక్యూరిటీలో మొత్తం 8 మంది ఉండనున్నారు. గతేడాది తమిళగ వెంట్రీ కళగం పేరుతో రాజకీయ పార్టీ పెట్టిన విజయ్.. ఇటీవలె జనంలోకి రావడం మొదలుపెట్టారు. దీంతో విజయ్‌కి భద్రత కల్పించింది కేంద్ర ప్రభుత్వం. తమిళనాడులో వై కేటగిరీ సెక్యూరిటీ కేవలం విజయ్‌కి మాత్రమే ఉండటం గమనార్హం. అయితే ఈ వై కేటగిరీ సెక్యూరిటీలో ఒకరిద్దరు ఎన్ఎస్‌జీ (నేషనల్ సెక్యూరిటీ గార్డ్) కమాండోస్ ఉంటారు. మిగతా వాళ్లు పోలీస్ అధికారులు ఉంటారు. ఈ సెక్యూరిటీ సాధారణంగా ప్రాణహాని ఉన్న ప్రముఖ వ్యక్తులకు కల్పిస్తారు.

ఎన్ని రకాల సెక్యూరిటీస్ ఉంటాయి..?

కేంద్రం కల్పించే ప్రత్యేక భద్రతలో మొత్తం నాలుగు రకాలు ఉంటాయి. అవి ఎక్స్, వై, జెడ్, జెడ్ ప్లస్ గా విభజిస్తారు. వ్యక్తుల హోదా, వారికి ఉండే థ్రెట్స్ ఆధారంగా ఈ నాలుగు రకాల సెక్యూరిటీలో ఒకదాన్ని కేటాయిస్తారు. దీని కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చు పెడుతుంది. కాగా, ఈ నాలుగు కేటగిరీల్లో ఎక్స్ కేటగిరీ బేసిక్ లెవల్. ఇందులో ఇద్దరు సాయుధ సివిల్ పోలీసులు ఉంటారు. 8 గంటల డ్యూటీ రూల్‌తో మొత్తం ఆరుగురు షిఫ్ట్‌ల వారిగా సెక్యూరిటీ ఇస్తారు. ఇక వై గురించి ఆల్రెడీ పైన చెప్పుకున్నాం. వై తర్వాత జెడ్ కేటగిరీ వస్తుంది. ఇందులో మొత్తం 22 మంది ఉంటారు. వీరిలో 4 నుంచి 5 మంది ఎన్ఎస్‌జీ కంమాడోలు ఉంటారు.

# తప్పు చేస్తే తప్పించుకోలేరు

-మొదటిపేజీ తరువాయి

ప్రజాస్వామ్యాన్ని చంపి ఇప్పుడు కొత్తదారులు వెదుకుతున్నారని విమర్శించారు. అబద్ధాన్ని పదేపదే చెప్పి అదే నిజమని నమ్మించాలనేది వారి తాపత్రయం అని వివరించారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేస్తారని, నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలు వాళ్లు అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

దాడులు, విధ్వంసాలు, హత్యలు అటవిక పాలనలోనే జరుగుతాయని స్పష్టం చేశారు. తాము ప్రజాస్వామ్యవాదులం అని, తాము చట్టబద్ధంగానే పరిపాలన సాగిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఎంపీ భరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఏఎస్ రామకృష్ణలతో కమిటీ ఏర్పాటుకు ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల



ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. కష్టపడి పని చేసి భారీ మెజారిటీతో కూటమి అభ్యర్థులు ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే పార్టీ కార్యకర్తల సంక్షేమంపైనా నేతలను ఆరా తీశారు. ఇప్పటివరకూ కార్యకర్తల సంక్షేమానికి ఎంత ఖర్చు పెట్టింది, చెల్లించాల్సినవి ఇంకెన్ని ఉన్నాయనే అంశాలను నేతలతో చంద్రబాబు చర్చించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "నేరస్థులు రాజకీయం ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికి ఎంతో ప్రమాదం. అలాంటి వారిని గుర్తించి ఏరివేయాల్సిన అవసరం ఉంది. గత ఐదేళ్లపాటు రాష్ట్రం రావణకాష్టంగా మారింది. తప్పులు మీద తప్పులు చేసి ప్రజలు, ప్రతిపక్షాలను హింసించారు. ఐదేళ్లపాటు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి.. అది చాలదన్నట్లు ఇప్పుడు కొత్తదారులు వెతుకుతున్నారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజమని నమ్మించాలని తాపత్రయ పడుతున్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. నా దళితులు నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలు కనిపిస్తున్నారు. ఆటవిక రాజ్యంలో దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యలు జరిగాయి. మనది ప్రజాస్వామ్యం, ఇక్కడంతా చట్టపరంగానే పరిపాలన సాగుతోందని" చెప్పారు.

# దేశంలోనే ఇ-స్పోర్ట్స్‌కు కేంద్రంగా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

జరిగాయని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సెంటర్, జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు. యువతకు కావాల్సిన మౌలిక సదుపాయాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారాలు అందించాలని కోరారు. రాష్ట్రంలో క్రీడా సముదాయం ఏర్పాటు ద్వారా, "మల్టీపర్పస్ హాల్, అథ్లెటిక్స్ ట్రాక్, ఫుట్‌బాల్ ఫీల్డ్, స్విమ్మింగ్ పూల్" వంటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని. ఈ మౌలిక సదుపాయాలు కేవలం క్రీడా ప్రతిభను ప్రోత్సహించడమే కాకుండా, యువత అభివృద్ధి సమాజంతో అనుసంధానం చేస్తూ అవకాశాలను అందిస్తాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా పట్టణాలు/నగరాలలో ప్రాథమిక క్రీడా మౌలిక సదుపాయాలు లేవని, ఈ నేపథ్యంలో మంత్రి వర్యులు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు కొన్ని ప్రతిపాదనలు సమర్పించారు. రాష్ట్రంలో ప్రాథమిక క్రీడా మౌలిక సదుపాయాల స్థాపన కోసం ప్రతిపాదన బడ్జెట్ ను మంజూరు చేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో అన్ని నగరాలలో క్రీడ మౌలిక సదుపాయాల నిర్మాణానికి 280.9 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని, రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు కు సహకారం అందించాలని, రాయచోటిలో జిల్లా స్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రాన్ని ఏర్పాటుకు చేసి రాయచోటి లో క్రీడా సముదాయ నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతనంగా



నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సెంటర్, జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిల్లీలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కార్యాలయంలో కేంద్ర మంత్రికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి ఆంధ్రప్రదేశ్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, ఏప్రిల్ నెలలో ఏపీలో పర్యటించనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రాష్ట్రంలో స్థిరమైన ఇ - స్పోర్ట్స్ వ్యవస్థను నెలకొల్పడానికి రాబోయే నాలుగు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి ?255 కోట్లు ఆర్థిక సహాయం అందించాలని మంత్రి కోరారు. తద్వారా దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను ఇ-స్పోర్ట్స్‌కు కేంద్రంగా చేయాలనే లక్ష్యంగా పని చేయడానికి వెసులుబా టు ఉంటుందని తెలిపారు.

# అధికారముందనే అహంకారమా?

-మొదటిపేజీ తరువాయి

బయటకు వస్తున్నాయని తట్టుకోలేక, దాన్నికూడా మార్చేయడానికి చంద్రబాబుగారు దుర్మార్గాలు చేస్తున్నారు. సత్యానికి కట్టుబడి నిజాలు చెప్పినందుకు దళిత యువకుడ్ని పోలీసులను పంపించి మరీ వేధించడం ఎంతవరకు కరెక్టు? వాంగ్మూలం ఇచ్చిన రోజే ఆ దళిత యువకుడి కుటుంబంపైకి పోలీసులు, టీడీపీ కార్యకర్తలు వెళ్లి వారిని బెదిరించి, భయపెట్టడం కరెక్టేనా? ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమేనా?.

వంశీ పట్ల కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై వైఎస్ జగన్ ఫైర్

మీ కక్షలు తీర్చుకోవడానికి ఇన్నిరకాలుగా వ్యవస్థలను వాడుకుని దుర్మార్గాలు చేస్తారా? సుప్రీంకోర్టు దృష్టిలో ఉన్న ఈ కేసులో, వారి ఆదేశాలను అనుసరించి దిగువ కోర్టు క్షుణ్నంగా కేసును విచారిస్తుంటే, పెట్టింది తప్పుడు కేసంటూ వాస్తవాలు బయటకు వస్తుంటే మొత్తం దర్యాప్తును, విచారణను, చివరకు జడ్జిని, న్యాయ ప్రక్రియను అపహాస్యం చేయడం, అధికారముందనే అహంకారంతో మీరు చేస్తున్నది అరాచకం కాదా ఇది? అధికార దుర్వినియోగం కాదా? వంశీ



అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. వంశీ భద్రతకు ఎలాంటి సమస్య వచ్చినా ఈ ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. .. మరోవైపు దెండులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబయ్య చౌదరి(%ఖశ్శీతీబ ూఎఝఝ జష్ట్రశీఒఝతీఎ%)పై తప్పుడు కేసును తీవ్రంగా ఖండిస్తున్నాను. కళ్యాణ మండపం ప్రాంగణంలో అబ్బయ్య చౌదరి డ్రైవర్ టీడీపీ ఎమ్మెల్యే బూతులు తిట్టి.. తిరిగి అబ్బయ్య చౌదరిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దుర్మార్గం. టీడీపీ ఎమ్మెల్యే ఏం తిట్టారో ఆ వీడియోను కోట్లమంది ప్రజలు చూశారు. మరి ఎవరిపై చర్యలు తీసుకోవాలి?.

తప్పులు టీడీపీ వారు చేసి, వారిపై చర్య తీసుకోమని కోరితే.. పోలీసులు ఎదురు కేసులు పెట్టి అన్యాయంగా వ్యవహరిస్తున్నారు. అందులోనూ 307, అంటే హత్యాయత్నం కేసులు పెట్టడం ఏంటి? అందులోనూ బాధితులపైన. రాష్ట్రంలో దిగజారిన వ్యవస్థలకు ఈ ఘటన నిదర్శనం కాదా? చంద్రబాబుగారూ! .. ప్రజలకు ఇచ్చిన సూపర్-6, సహా ఇచ్చిన 143 హామీలు నిలబెట్టుకోలేక, ఒక్కదాన్నీ కూడా అమలు చేయక, అంతకుముందున్న పథకాలను సైతం రద్దుచేసి, ప్రజలను సంక్షోభంలోకి నెట్టారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి మా పార్టీకి చెందిన నాయకులను, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు, తప్పుడు సాక్షులతో అక్రమ అరెస్టులకు(%×శ్రీశ్రీవఝశ్రీ ూతీతీవర్‌ం%) దిగుతున్నారు. మీ తప్పులను ప్రజలే తమ డైరీల్లో రికార్డు చేసుకుంటూనే ఉన్నారు. తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిస్తున్నాం అని ఎక్స్‌లో వైఎస్ జగన్(%ూ జీఝఝఅ%) పోస్ట్ చేశారు

# రోజాకు బిగిస్తున్న ఉచ్చు

**తిరుపతి :** ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో అగ్రభాగాన ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ టీడీపీ నేతల చెవుల్లో మారుమోగిపోతున్నాయి. దీంతో రోజా విషయంలో కూటమి సర్కార్ సీరియస్ గానే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలోనే ఆర్కే రోజాను కూడా త్వరలో అరెస్ట్ చేసే అవకాశాలు లేకపోలేదన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. నగరి ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే రోజా తర్వాత మంత్రిగా నాటి వైసీపీ హయాంలో బాధ్యతలను స్వీకరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన 2019 నుంచి 2024 వరకూ ఆర్కే రోజా టీడీపీముఖ్య నేతలపై వ్యక్తిగత విమర్శలు చేశారు. ప్రధానంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ లపై ఆమె చేసిన వ్యాఖ్యలతో నాడే టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాటు ఆర్కే రోజా టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన లొసుగులను ఆసరాగా చేసుకుని ఆమెపై కేసులు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆడుదాం ఆంధ్ర పేరిట గత ప్రభుత్వ హయాంలో పెద్దయెత్తున కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగినట్లు ఆర్కే రోజాపై టీడీపీ నేతలు సీఐడీకి ఫిర్యాదులు చేశారు. దీనిపై సీఐడీ విచారణ కూడా ప్రారంభించనట్లు తెలిసింది. ఎన్ని నిధులు వెచ్చించారు? ఎంత క్రీడాకారుల కోసం ఉపయోగించారన్న దానిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. మంత్రిపదవి వచ్చిన తర్వాత... ఆర్కే రోజా కూడా తొలుత టీడీపీలో ఉండి తర్వాత వైసీపీలోకి వచ్చిన వారే. వైసీపీలోకి వచ్చిన తర్వాత ఆర్కే రోజా నగరి నియోజకవర్గం నుంచి 2014, 2019లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2024లో జరిగిన ఎన్నికలలో మాత్రం ఓటమి పాలయ్యారు. వైసీపీ ఫైర్ బ్రాండ్ గా ముద్రపడిన రోజా తన పదునైన కామెంట్స్ తో టీడీపీ నేతలతో పాటు పవన్ కల్యాణ్ ను కూడా టార్గెట్ చేశారు. అయితే మంత్రివర్గంలో చోటు కోసమే రోజా నాడు చెలరేగి మాట్లాడారన్న వార్తలు కూడా వచ్చాయి. రోజా ఆశించినట్లుగానే కేబినెట్ లో జగన్ చోటు కల్పించారు. 2019లో గెలిచిన వెంటనే రోజాకు మంత్రి పదవి రాకపోవడంతో ఆమె ప్రమాణస్వీకార కార్యక్రమానికి కూడా హాజరు కాలేదు. అయితే మంత్రి వర్గ పునర్వ్యస్తీకరణలో భాగంగా జగన్ ఆమెకు అవకాశమిచ్చారు. క్రీడా, పర్యాటక, యువజన సర్వీసుల శాఖను అప్పగించడంతో ఆమె మరింత రెచ్చిపోయారు. దీంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు సీఐడీకి ఫిర్యాదు చేశాయి. వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని వారు ఆరోపించారు కూడా. తాజాగా వల్లభనేని వంశీ అరెస్ట్ కావడంతో ఇక రోజా మెడ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటుందన్న వార్తలు వస్తున్నాయి. ఆర్కే రోజా పై కేవలం ఇదే కాకుండా తిరుమలలో దర్శనం టిక్కెట్ల విషయంపై కూడా ఫిర్యాదులు చేసే అవకాశాలున్నాయి.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్రానికి లేదు

-మొదటిపేజీ తరువాయి



చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందని కేంద్ర సహాయ మంత్రి చెప్పారు. ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం రూ. 11,400 కోట్ల ప్యాకేజీని ఇచ్చిందని తెలిపారు. ప్లాంట్ అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. స్టీల్ ప్లాంట్ ను నష్టాల నుంచి లాభాల్లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

## అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లు


రాష్ట్ర రాజధాని అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లను నియమించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ అనుమతితో వివిధ స్థాయిల్లో బ్రాండ్ అంబాసిడర్లను నియయమించుకునేలా కార్యాచరణ రూపొందించనున్నారు. సుస్థిరత, అభివృద్ధి, ఆవిష్కరణ, సామాజిక స్థితి ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లుగా ఎంపిక చేయనున్నారు. ముఖ్యంగా, రాజధాని ప్రాంత ప్రజలతో మమేకమైన వారిని ఎంపిక చేయాలని నిర్ణయించారు. నామినేషన్ ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లను నియమించాలని, సీఎం లేదా సీఎంవో నామినేట్ చేసినవారిని నియమించేందుకు కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. నామినేషన్లతో పాటు నైపుణ్యం, అర్హత, స్థాయి ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఈ బ్రాండ్ అంబాసిడర్ల నియామకం ఏడాది కాలానికి వర్తించనుంది. అంతర్జాతీయ నగరంగా అమరావతిని ప్రమోట్ చేయడం, పెట్టుబడులు ఆకర్షించడం ఈ కార్యాచరణ వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశాలు.

## ఈ దాడితో లబ్ధి పొందింది ఎవరు?

-మొదటిపేజీ తరువాయి

దాడులకు సంబంధించి విచారణలో ఏం తేలింది? భద్రత వైఫల్యం పట్ల ఎవరు బాధ్యత తీసుకున్నారు? కాంగ్రెస్ పార్టీ అడిగిన ఈ ప్రశ్నలకు బీజేపీ నుంచి ఇప్పటికీ సమాధానం లేదు. పుల్వామా దాడిపై శ్వేతపత్రం అడిగితే విడుదల చేసే దమ్ము కేంద్రానికి లేదు" అని షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు.

# మార్చి 19న భూమిపైకి సునీతా విలియమ్స్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: అంతర్జాతీయ రోదసీ కేంద్రం (ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్-ఐఎసఎస)లో గత ఎనిమిది నెలలుగా చిక్కుకుపోయిన వ్యోమగామి సునీతా విలియమ్స్ ఎట్టకేలకు భూమి మీదకి తిరిగి రానున్నారు. ఆమె మార్చి 19న తిరిగి రానున్నారు. గత ఏడాది వేసవిలో ఐఎసఎసలో విధుల నిర్వహణ నిమిత్తం ఐఎసఎసకు వెళ్లిన ఇద్దరు నాసా వ్యోమగాములు... సునీతా విలియమ్స్, బచ్ విల్‌మోర్‌లు సాంకేతిక సమస్యల కారణంగా అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. వారి ప్రయాణించిన బోయింగ్ సంస్థకు చెందిన స్టార్‌లైనర్ క్యాప్స్యూల్‌లో లోపాలు తలెత్తడంతో తిరిగిరాలేకపోయారు. ఇది అమెరికాలో తీవ్ర ఆందోళన కలిగించింది. దాంతో వారిని తిరిగి తీసుకు రావాలని స్పేస్ ఎక్స్ సంస్థ సీఈఓ ఎలాన్ మస్క్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టిగా డిమాండు చేశారు. ఆ ప్రయివేటు సంస్థ అంతరిక్షానికి వ్యోమనౌకలను పంపిస్తుండడంతో ట్రంప్ ఆ డిమాండు చేశారు. ఈ నేపథ్యంలో అంతరిక్ష కేంద్రంలో విధులు నిర్వర్తించేందుకు క్రూ-10 విభాగానికి చెందిన నలుగురు వ్యోమగాములను తీసుకెళ్తున్న డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ తిరుగు ప్రయాణంలో సునీత, విల్‌మోర్‌లను భూమిపైకి తీసుకురానుంది.

# క్షీరదాలను సంరక్షించుకోవాలి

### పాంగోలిన్‌ల మనుగడను కాపాడాలి: డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్



అమరావతి

అరుదైన, అసాధారణమైన క్షీరదాలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. అందులో భాగంగా పురుగుల నియంత్రణకు ఉపయోగపడే 'పాంగోలిన్'ల మనుగడ కూడా ముఖ్యమని అన్నారు. శుక్రవారం ప్రపంచ పాంగోలిన్ దినోత్సవాల్లో భాగంగా మంగళగిరిలోని అరణ్య భవన్‌లో అటవీశాఖ, తూర్పు కనుమల వన్యప్రాణుల సొసైటీ సహకారంతో పాంగోలిన్‌ల సంరక్షణ ప్రాజెక్ట్ నివేదికను పీసీసీఎఫ(వైల్డ్‌లైఫ్) ఏకే నాయక్, అదనపు పీసీసీఎఫ్ శాంతిప్రియా పాండే, ఐఎఫ్ఎస్ అధికారి రాహుల్‌పాండే కలిసి విడుదల చేశారు. ఇండియన్ పాంగోలిన్‌పై పోస్టర్‌ను ఆవిష్కరించి, అటవీ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ సందేశాన్ని అధికారులు వివరించారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# గ్రామాల అభివృద్ధి మా ప్రాధాన్యత, ప్రజల అవసరాలకు తగిన మౌళిక వసతులు అందించేందుకు కృషి చేస్తాం

**తాగునీటి సమస్యతో పాటు, డ్రైనేజీ, రోడ్లు, ఇంటి పట్టాల అంశాలను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం**

**ప్రజల విన్నపాలను పరిశీలించి, తక్షణమే సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించాం**

**పూతలపట్టు శాసనసభ్యులు డా. కలికిరి మురళీమోహన్**

ఐరాల ఫిబ్రవరి 14 స్వర్ణ సాగరం

యాదమరి రెవెన్యూ డివిజన్, చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలోని 21 వ డివిజన్ పరిధిలోని గాండ్ల కొత్తూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో భాగంగా గాండ్ల కొత్తూరు గ్రామానికి చేరుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు కి, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నాయుడు కి స్థానిక నాయకులు పూలమాల, దుశ్శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం గాండ్లకొత్తూరు – వరిగపల్లె గ్రామ సచివాలయ పరిధిలో 4.5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు , పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నాయుడు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగి ంది. అనంతరం చిత్తూరు నగర పాలక సంస్థ అధికా రులతో కలిసి గాండ్లకొత్తూరు గ్రామాన్ని సందర్శించిన వీరు ప్రజల సమస్యల పరిష్కారం దృష్ట్యా స్థానిక ప్రజల వద్ద నుండి విన్నతులు స్వీకరించారు. ఇందులో ప్రధా నంగా గాండ్లకొ త్తూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలకు నీటి పైప్ లైన్స్ మంజూరు, డ్రైనేజీ, ఇంటి పట్టాలు వంటి సమస్యలను ఎంపీ, ఎమ్మెల్యేల దృష్టికి ప్రజలు తీసుకెళ్ళారు. ప్రజల విన్నతులను స్వీకరించి వారి సమ స్యలను విని వేంటనే సమస్యల పరిష్కారానికి అధికా రులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రతిపాదన పంపి నిధులు మంజూరు చేయాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ ప్రజలకు మౌళిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా రోడ్లు, నీటి సరఫరా, డ్రైనేజీ వంటి విభాగాల్లో మెరుగుదల తీసుకురావడం తమ ముఖ్య లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలకు తాగునీటి పైప్‌లైన్ మంజూరును త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలియజేశారు. నిధులు కొరత లేకుండా అభివృద్ధి పనులకు అవసరమైన నిధులకు గానూ ప్రతిపాదనలు పెట్టేందుకు కృషి చేస్తామనీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మేయర్ ఆముదా, తుడా ఛైర్మన్ కఠారి హేమలత, డెప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్, సీనియర్ నాయకురాలు వైపీ.రాజేశ్వరి, యాదమరి మండల పార్టీ అధ్యక్షులు మురార్జీ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీ, చిత్తూరు జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి అమరనాథ్ నాయుడు, 21వ డివిజన్ ఇంఛార్జ్ లక్ష్మీపతి నాయుడు, చిత్తూరు నగర పాలక సంస్థ కమీషనర్ నరసింహ ప్రసాద్ మరియు అధికారులు, మండల నాయకులు పాల్గొన్నారు.



# భూమి ఇళ్ల స్థలాలు సమస్య అసైన్మెంట్ కమిటీ వేయాలి. సిపిఐ డిమాండ్.

స్వర్ణ సాగరం వరదయ్యపాలెం ఫిబ్రవరి 14

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని భూ సమస్యలు పరిష్కరించాలని సూళ్లూరుపేట ఆర్డీవో కి సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజు మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో సత్యవేడు వరదయ్యపాలెం బుచ్చినాయుడు కండ్రిగ, కెవిబిపురం, పిచ్చాటూరు నారాయణవనం నాగలాపురం మండలాలలో ఇళ్ల స్థలాలు. భూ సమస్య పరిష్కారం కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుపేదలు మండల తహసీల్దార్ ఆఫీస్ నుండి జిల్లా కలెక్టర్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని అనేక ఆందోళనకు పూనుకున్న సమస్యలు పరిష్కారానికి అధికారులు ముందుకు రావడం లేదని చిన్ని రాజు ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని రాజకీయ పార్టీలకు ప్రాతినిధ్యం ఉన్న అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేస్తూ ఉందని ఆయన అన్నారు.జిల్లా తూర్పు మండలాల్లో స్థానికితరులు అనర్హులు డబ్బులు ఉన్న పెత్తందారులు వందలాది ఎకరాలు తమ గుప్పెట్లో ఉంచుకొని నిరంతరం శ్రమిస్తూ వ్యవసాయం ఆధారంగా బ్రతికేటటువంటి వ్యవసాయ కూలీలు పేద రైతులకు భూమి లేకుండా పోయిందని అందుకు కారణం రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడి అక్రమాలకు పాల్పడి దొడ్డిదారిన రాజకీయ పలుకుబడి కలిగిన వారికి భూమి ధారా దత్తం చేశారని అనేక గ్రామాలలో పేదలను సమీకరించి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భూ పోరాటాలు నిర్వహించి వందలాది ఎకరాలు ప్రజలకు పంచడం జరిగిందని ఆయన తెలియజేశారు రెవెన్యూ వ్యవస్థలో ఉన్న సాంకేతిక లోపాలను అడ్డుపెట్టుకొని భూదాహం కలిగిన పెత్తందా రులు కొంతమంది రెవెన్యూ అధికారులకు ధన ఆశ చూపెట్టి భూములను కబ్జా చేస్తున్నారని ప్రజల నుండి ఎన్నుకో బడుతున్న ప్రజా ప్రతినిధులు సర్పంచ్ నుండి ఎమ్మెల్యే వరకు భూముల విషయంలో శ్రద్ధ చూపించి ప్రజలకు ఇళ్ల స్థలాలు సాగు భూములు దక్కేటటు చూడాలని చిన్ని రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బాలు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణయ్య కనవ న%శీ%బేడు సర్పంచి పరంధామయ్య. శంముగం బాబు తదితరులు పాల్గొన్నారు.




# దొడ్డీ శేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన నూకతోటి రాజేష్

స్వర్ణ సాగరం వరదయ్యపాలెం ఫిబ్రవరి 14



దివంగత దొడ్డి పోలమ్మ మృతికి సంతాపం..నివాళులు అర్పించిన నేతలు 10టీవీ రిపోర్టర్ దొడ్డి శేఖర్ తల్లి గారు దొడ్డి పోలమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె మృతి పట్ల నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ నూక తోటి రాజేష్ మరియు వైసిపి నేతలు సంతాపం తెలిపి ఆమెకు నివాళులు అర్పించారు. శుక్రవారం అక్కిసం పాలెం లోని వారి స్వగృహానికి చేరుకున్న వైసిపి నేతలు వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ మాజీ డైరక్టర్ బొప్పన తిలక్ బాబు మాజీ సర్పంచ్ చిన్నా ,బందిల సురేష్ నియోజవర్గ యువజన అధ్యక్షుడు వినోద్ యాదవ్ సర్పంచులు దుడ్డు వేణు, దీప నరేంద్ర , రమణ, స్థానిక నాయకులు గిరిరెడ్డి శ్రీనురెడ్డి, ప్రభాకర్ ,మురళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో గాయపడిన మరో కార్మికుడు మృతి..

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 14.



మండలంలోని పెన్నేపల్లి గ్రామంలో ఉన్న ఎంఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో ఇటీవల సంభవించిన భారీ విస్ఫోటనంలో తీవ్రంగా గాయపడి చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సోనుమహమ్మద్(28) శుక్రవారం మృతి చెందాడు. పెళ్లకూరు ఎస్సై కే నాగరాజు తెలిపిన సమాచారం మేరకు వివరాలు. జనవరి ఒకటవ తేదీ రాత్రి స్టీల్ పరిశ్రమలో సంభవించిన భారీ విస్ఫోటనం వల్ల ఆరుగురు వలస కార్మికులు గాయపడ్డారు. వీరులో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా తక్కిన వారిని చెన్నైకి తరలించి చికిత్సలు అందించారు. వీరిలో ఉత్తర ప్రదేశ్ కు చెందిన సోను మహమ్మద్ పరిస్థితి విషమంగా ఉండడం వల్ల గత45 రోజులకు మృత్యువుతో పోరాడి ఆరోగ్యం క్షీణించడంతో మృత్యువాత పడ్డాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# పథకాల లబ్దికి విశిష్ట రైతుగా నమోదవ్వండి



వి.కోట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 14

చిత్తూరు జిల్లా వి కోట మండలం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రైతులకు అందే పథకాల కొరకు విశిష్ట రైతుగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని రాజ్యలక్ష్మి తెలిపారు.జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు నాగపద్మిని ఆధ్వర్యంలో మండల పరిధిలోని గోనుమాకులపల్లి గ్రామంలో రైతు విశిష్ట సంఖ్య పొందడం వల్లా కలిగే ప్రయోజనాలపై శుక్రవారం అవగాహన కల్పించారు.రైతు విశిష్ట సంఖ్య పొందడానికి భూమి పాసు పుస్తకం, ఆధార్ కార్డ్, ఆధార్ తో అనుసందనమైన మొబైల్ నెంబరు తీసుకురావాలన్నారు.ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య రైతు గుర్తింపు సంఖ్యగా వ్యహరిస్తుందనీ, తద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రైతు పథకాలకు వర్తిస్తుందని తెలిపారు.రైతు సేవా కేంద్రంలో ఈ నెల 27వ తేదీలోపు రైతులు విశిష్ట సంఖ్యను పొందాలని సూచించారు.కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు హరినాథ్, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు గుర్తింపు సంఖ్యను తీసుకోవాలి

**వ్యవసాయ అధికారిని విజయలక్ష్మి**

స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 14:



ప్రతి ఒక్క రైతు గుర్తింపు సంఖ్యను ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం ఓజిలిలో విలేకరులతో మాట్లాడారు. మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ సిబ్బంది రైతుల వివరాలను ఆన్ లైన్ చేస్తున్నారని తెలిపారు. ప్రతి రైతు పొలం కు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ నంబర్ లింక్ చేయబడిన మొబైల్ తీసుకొని రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి ఆన్ లైన్ తప్పకుండా చేసుకోవాలన్నారు. ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకున్న రైతుకు గుర్తింపు సంఖ్య రావడం జరుగుతుందన్నారు. ఈ గుర్తింపు సంఖ్య ఉంటేనే భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పంటలకు నష్ట పరిహారం తదితర అన్ని రాయితీలు వర్తించబడతాయని తెలియజేశారు. రైతులందరూ ఈ గుర్తింపు సంఖ్యను తీసుకోవాలని తెలియజేశారు. రైతులందురు ఆయా సచివాలయాల్లో సిబ్బందిని అడిగి వివరాలను తెలుసుకోవాలని సూచించారు.

# జర్నలిస్టు గోపీనాథరెడ్డి ఆకస్మిక మృతి బాధాకరం

**కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేసిన**

**ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా శాఖ ప్రతినిధులు**

ఐరాల, ఫిబ్రవరి 14 : స్వర్ణ సాగరం



ఐరాల, పూతలపట్టు నియోజకవర్గం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గోపీనాథరెడ్డి అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి ప్రకాశ్ రెడ్డి, షేక్ సలీం తెలిపారు. తవణంపల్లి మండలం, తొడతర గ్రామానికి చెందిన గోపీనాథరెడ్డి అలియాస్ గోపి గతంలో సివిఆర్ న్యూస్ ఎన్టీవీలకు రిపోర్టర్ గా అందించిన సేవలు అమోఘమని కొనియాడారు. ఏ పని అయినా అంకితభావంతో పనిచేసే గోపి మరణం పత్రికా లోకానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మృతికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ) జిల్లా శాఖ కార్యవర్గం సంతాపం తెలియజేస్తోందన్నారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు తవణంపల్లి మండలంలోని గోపీనాథరెడ్డి స్వగ్రామమైన తొడతర అలియాస్ బోయపల్లిలో అంత్యక్రియలు నిర్వహించబడతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు, సభ్యులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. గోపీనాథరెడ్డి కుటుంబ సభ్యులకు కలియుగ వెంకటేశ్వర స్వామి కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి కరుణాకటాక్షాలు చూపాలని, అదే క్రమంలో కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు.

# బస్సు డ్రైవర్ల నిర్లక్ష్యం





స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట,ఫిబ్రవరి 14 :

సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి అపాచీ పరిశ్రమకు వేల సంఖ్యలో కార్మికులు తరలి వెళ్తుంటారు, ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం మన్నారుపోలూరు గ్రామం నుండి అపాచీ పరిశ్రమకు బయలుదేరిన బస్సు సరిగ్గా కొత్రపాలెం క్రాస్ రోడ్ సమీపముకు వచ్చేసరికి డ్రైవర్ నిర్లక్ష్యముతో చెన్నై నుండి నెల్లూరు వైపు వెళ్లే ట్రైలర్ లారీను ఢీకొంది.ఈ ప్రమాదంలో కార్మికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారని స్థానికులు వెల్లడించారు.లారీ డ్రైవర్ పరిమితి వేగంతో ప్రయాణిస్తుండటంతో పెను ప్రమాదమే తప్పిందని స్థానికులు వెల్లడించారు. ఘటన స్థలానికి చేరుకుని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# తడ పద్మావతమ్మ కి ఘన నివాళులు అర్పించిన నూకతోటి రాజేష్,



స్వర్ణ సాగరం వరదయ్యపాలెం ఫిబ్రవరి 14

వరదయ్యపాలెం మండలంలోని ఇందిరానగర్ పంచాయతీకి చెందిన,సీనియర్ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త రెడ్డి దేవదానం సతీమణి,బి ఎన్ కండ్రిగ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డి విద్యాసాగర్ రావు(సునీల్) మాతృమూర్తి, ఇందిరానగర్ అంగన్వాడీ కార్యకర్త అయిన తడ పద్మావతమ్మ పరమపదించారు. స్థానిక వైసీపీ శ్రేణులు వారిని పరామర్శించి,ఆమెకు ఘన నివాళులు అర్పించారు.వారి కుటుంబంకు ధైర్యం చెప్పి,ఓదార్చారు.వరదయ్యపాలెంకు,చెందిన కీ”శే “ కల్లూరు దీనకర్ణయ్య సతీమణి కల్లూరు గజలక్ష్మి కి వైసీపీ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు.వరదయ్యపాలెం పంచాయతీ వార్డు మెంబెర్, గ్రామ యజమాని కల్లూరు మోహన్, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయుడు దయాకర్ రెడ్డి బొప్పన తిలక్ బాబు, కన్నలి వెంకటయ్య(చిన్న), బందిల సురేష్, వినోద్,ఎన్నం కుమారస్వామి, అబ్దుల్, మురళి రెడ్డి,రత్నయ్య,దుడ్డు వేణు,నరేంద్ర,లోకేష్,బి ఎన్ కండ్రిగ మండలం నుండి అమరలింగయ్య, మునస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# 15 న నరుకూరుకు ఎమ్మెల్యే సోమిరెడ్డి రాక

**స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం**

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 14



సర్వేపల్లి శాసనసభ్యులుసోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రతి మూడవ శనివారంలో భాగంగాప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని నరుకూరు గ్రామంలో పాల్గొన్నట్లు తోటపల్లి గూడూరు మండల పరిషత్ కార్యాలయం ప్రతినిధులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు

# వేసవికాలం దృష్ట్యా అంగనవాడి స్కూల్ లకు మంచినీటి క్యాన్లు వితరణ






స్వర్ణ సాగరం వరదయ్యపాలెం ఫిబ్రవరి 14

వరదయ్యపాలెం మండలంలోని అంగనవాడి స్కూల్ లకు దాతల సహాయముతో మంచినీటి క్యాన్లు వితరణ కార్యక్రమం 14-2-25 శుక్రవారం బిజెపి మండల నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది దాతలు బిజెపి నాయకులు కేబి గురుదేవ్, ఆర్ మురళి, వాళ్ల సహకారంతో ఈరోజు సిడిపిఓ వారి చేతుల గుండా 65 మంచి నీటి చిన్న క్యాన్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండల అధ్యక్షులు దిలీప్ రాయల్, మాజీ మండల అధ్యక్షుడు వేలూరు పురుషోత్తం, రాష్ట్ర ఓ బి సి మోర్చా కార్యదర్శి సిద్దులయ్య, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మాజీ శుభ్రత్నమ్మ, మండల జనరల్ సెక్రటరీ వేలూరు సూర్యనారాయణ, పాల్గొన్నారు.

# "ఆటల ద్వారా చిన్నారులలో" మానసిక ధైర్యం"



నెహ్రూ యువ కేంద్రంకోఆర్డినేటర్ మహేందర్ రెడ్డి

నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 14

ఆటల ద్వారా చిన్నారులలో మానసికశారీరకధైర్యం ఏర్పడుతుందని నెల్లూరు జిల్లా నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ ఏ.. మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పొదలకూరు రోడ్డు లోని వీయన్నే హోమ్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు వికలాంగులు అని నిరాశ నిస్పృహలకు లోను కాకుండా క్రీడల్లో ముందుకు పోవాలని ఆయన కోరారు. చదువుతోపాటు ఆటల్లో నైపుణ్యం కలిగిన వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారని జ్ఞాపకశక్తి పెరుగుతుందని ఆయన అన్నారు. వీఎన్ని హోమ్ చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు వికలాంగులకు తల్లిలా తండ్రిలా సేవలందిస్తున్నారని ఆయన కొని ఆడారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర ద్వారా చిన్నారులకు క్రీడా సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అవినాష్ హోమ్ డైరెక్టర్ సిస్టర్ రమా. జయప్రకాష్. సిస్టర్ మ్యాగీ పి ఆర్వో జయ. విద్యార్థులు పాల్గొన్నారు..

# లారీలు అడ్డుకున్న గ్రామస్తులు....



పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 14.

మండలంలోని చెంబేడు- పునబాక ఆర్ అండ్ బి రహదారి మార్గంలో పునబాక చెరువు తట్టు కండ్రిగ గ్రామం వద్ద శుక్రవారం గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి గ్రావెల్ లారీలను అడ్డుకొని నిలిపివేశారు. 71వ నంబరు జాతీయ రహదారి రోడ్డు విస్తరణ అభివృద్ధి పనుల్లో భాగంగా పునబాక గ్రామ సమీపంలో ఉన్న స్టోన్ క్రషర్ నుండి అధిక లోడుతో లారీలు రాకపోకలు సాగించడం వల్ల ఆర్ అండ్ బి రోడ్డు మార్గం పూర్తిగా దెబ్బతిని ధ్వంసం అయింది. దాంతో గ్రామస్తులంతా కంపెనీ యాజమాన్యాన్ని కలిసి అక్కడ పరిస్థితిని విన్నవించారు. జాతీయ రహదారి పనులు పూర్తి అయ్యేటప్పటికీ దెబ్బతిన్న ఆర్ అండ్ బి రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అయితే జాతీయ రహదారి రోడ్డు పనులు పూర్తయినప్పటికీ ధ్వంసం అయిన ఆర్ అండ్ బి రోడ్డు గురించి పట్టించుకోకుండా వ్యవహరించడం వల్ల గ్రామస్తులంతా కలిసి రోడ్డుపై ఆందోళనకు దిగి గ్రావెల్ లారీలను నిలిపివేశారు. సమాచారం అందుకున్న కంపెనీ యాజమాన్యం సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులతో చర్చించారు. ఈనెల 25 నుండి ఆర్ అండ్ బి రహదారి రోడ్డు అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. దాంతో గ్రామస్తులు వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో నాయకులు లోకేష్ నాయుడు, మురళి, చంద్ర తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# వల్లభనేని వంశీని అరెస్టు చేస్తే వైసిపి నాయకులకు ఉలుకెందుకు.

## టిడిపి నాయకులు సూటి ప్రశ్న

తవణంపల్లె స్వర్ణసాగరం ఫిబ్రవరి-14

ఐదేళ్ల వైసిపి హయాంలో రాష్ట్రాన్ని దోచుకున్న వారిలో ఒకడు వంశీ. ఒక దళితున్ని కిడ్నాప్ చేసి కొట్టి బెదిరించిన కేసులో అరెస్టు చేస్తే వైసిపి నాయకులు నానా యాగి చేయటం దురదృష్టం. దళితుడు కుటుంబ పక్షాన నిలబడి ఆ కుటుంబానికి న్యాయం చేయమని అడగవలసింది పోయి.. ఈ వంశీ పక్షాన డీజీపీని కలవడానికి ప్రయత్నించడం, కలవకపోతే రాష్ట్ర ప్రభుత్వం పైన నెపం నెట్టేయడం విచిత్రంగా ఉంది. రాష్ట్రంలో అనేకమంది ఉన్నారు... వారిలో ఒకరు వంశీ. వల్లభనేని వంశీ చరిత్ర మొత్తం నేరమయం .కిడ్నాప్లు హత్యలు, దుమ్మీలు, దోపిడీలు, భూకబ్జాలు, క్యాసినోలు నడపడం, పేదల భూములు ఆక్రమించడం, ఇతనికి వెన్నతో పెట్టిన విద్య. వంశీ నీ అరెస్ట్ చేయడంతో ప్రజలందరూ సంబరాలు చేసుకుంటుంటే.. వైసీపీ నాయకులు ఇతనిది అక్రమ అరెస్ట్ అని ప్రెస్ మీట్ లు పెట్టడం దురదృష్టకరం. వల్లభనేని వంశీకి మద్దతు పలికిన టువంటి అంబటి రాంబాబు, లేళ్ల అప్పిరెడ్డి, వీళ్ళందరికీ తగిన గుణపాఠం నేర్పిస్తాం. తెలుగుదేశం పార్టీ కార్యాలయం పైన దాడి చేస్తే కానరాని వీళ్ళు ఈరోజు రాజ్యాంగం గురించి, శాంతి భద్రతల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వర్ణిస్తున్నట్టుంది. ఈ యొక్క ప్రెస్ మీట్ లో రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి డాక్టర్ సప్తగిరి ప్రసాద్, జిల్లా క్రిస్టియన్ ప్రెసిడెంట్ మెషక్, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# "సంస్కారానికి మార్గం "చదువు"

మూలప్పేట పాఠశాలలో

సామాజిక సమరసత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోడూరు సత్యం

నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 14

సమాజంలో సంస్కారానికి చదువుమార్గమని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులుకోడూరు సత్యం పేర్కొన్నారు శుక్రవారం నెల్లూరు మూలప్పేట ప్రాంతం ఎరుకల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం సమీపంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గిరిజన విద్యార్థుల తో మాట మంచి పంచుకున్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదివిన విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థితిలో సన్మార్గ పరిస్థితిలో ఉండడాన్ని గుర్తు చేశారు. గిరిజన విద్యార్థులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు ప్రధానంగా గిరిజన యువత విద్యలో వెనుకబడి ఉందని వారిని ప్రోత్సహించే క్రమంలోచదువులో అధిగమిఒచేందుకు ఉపాధ్యాయులు స్వచ్ఛంద సేవా సంస్థలు గిరిజన సంఘాలు ప్రోత్సహిం చాల్సిన అవసరాన్ని వివరించారు ఈ సందర్భంగా 44 మంది గిరిజన విద్యార్థులకు అవసరమైన మెటీరియల్ నోటు పుస్తకాలు పేనాలు పెన్సిల్ ఎరైజర్స్ పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వేదిక రాష్ట్ర యువ ప్రముఖ గోళ్ళ కేశవులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



# "రైతుల ఉత్పత్తులు "పెంచేందుకే 'కిసాన్ మేళా'



## వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ప్రారంభ కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి

నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 14

రైతులు నూతన పద్ధతులతో ఉత్పత్తులు పెంచేందుకే కిసాన్ మేళ ఏర్పాటు చేసినట్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో కిసాన్ మేళ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిసాన్ మేళాలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ ప్రైవేటు సంస్థల ప్రదర్శనల ద్వారా రైతులలో కొత్త ఉత్సాహం నూతన ఉత్పత్తులు చేయాలన్న తపన కలిగినట్లు ఆయన పేర్కొన్నారు ఈ ప్రదర్శనలో దాదాపు 75 స్టాల్స్ ఏర్పాటు చేశారు

1937లో బుచ్చిరెడ్డిపాలెం లో ఏర్పాటు అయిన వ్యవసాయ పరిశోధనా కేంద్రం 1967లో నెల్లూరుకు మార్చి రాష్ట్రంలో గుర్తింపులో ఉన్నట్లు వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి వి సత్యనారాయణ అధ్యక్షత వహించిన సమావేశంలో విశ్రాంత ఉపకులపతి పి దామోదర్ నాయుడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి సత్యవాణి తిరుపతి కి చెందిన ఎస్ ప్రసాదరావు వి సుమతి డాక్టర్ యు వినీత తో పాటు బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు సురేంద్ర రైతు సంఘం నేత కోటిరెడ్డి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు

# ఐ సి డి ఎస్ చేపట్టిన పోషణ బిబిపదయిబి ప్రోగ్రాం

రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 14





రేణిగుంట లో ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ వారు చేపట్టిన పోషణ బిబిపదయిబి ప్రోగ్రాం పైన కార్యక్రమాన్ని మూడు రోజులు పాటు 13బి2బి2025 నుండి. 15బి2బి2025 వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈనెల13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మూడు రోజులపాటు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వివిధ కార్యక్రమాల పైన అంగనవాడి కార్యకర్తలకు రేణిగుంట జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పోషణ మరియు ప్రీస్కూల్ కార్యక్రమాల పైన అవగాహన కల్పించడం బిడ్డ పుట్టినప్పుడు నుండి వారిలో కలిగే డెవలప్మెంట్ గురించి తెలియజేయడం జరుగుతుంది సిడిపిఓ మాట్లాడుతూ బిడ్డ ఆరోగ్యంగా ఉండడంతో పాటు ప్రీస్కూల్ అనేది ఎంత అవసరమో వారి బావి జీవితానికి పునాది. ఈ వయసులో నేర్చుకున్నది వారికి బాగా గుర్తు ఉంటుంది. పరిసరాల నుండి కూడా బాగా గ్రహించగలుగుతారు అంతేకాకుండా డిసాబులిటీ పిల్లలు దివ్యాంగ పిల్లలను గుర్తించడం అనేది కూడా ఎలా తెలుసుకోవాలో చెప్పడం జరుగుతుంది, ఇందులో ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ మంజూరి, సూపర్వైజర్ హేమావతి, ప్రగతి సంస్థ కోఆర్డినేట్ జయలక్ష్మి, సి ఓ సురేష్ అంగనవాడి కార్యకర్తలు 53 మంది పాల్గొన్నారు.

# మొండెలెజ్ పరిశ్రమలో "మాక్ డ్రిల్"

స్వర్ణ సాగరం సత్యవేడు



తిరుపతి జిల్లా సత్యవేడు శ్రీ సిటీలోని ఈరోజు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐపిఎస్ ఆదేశాలు మేరకు శ్రీసిటీ నందు మోక్ డ్రిల్ నిర్వహించినారు.. శ్రీసిటీ నందు చాలా కంపెనీలు ఉన్నందున అగ్ని ప్రమాదాలు గానీ, గ్యాస్ లీకేజస్ మరియు ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి మండలైజ్ కంపెనీ కంపెనీ క్యాడ్బరీ చాక్లెట్ కంపెనీలో పని చేస్తున్న సిబ్బందికి పోలీస్ మరియు ఫైర్ సర్వీస్ డిపార్ట్మెంట్ సిబ్బంది కొంత ట్రైనింగ్ ఇచ్చి, తగు సూచనలు ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో భాగంగా కంపెనీలో ఏదైనా ప్రమాదం జరిగినచో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, పాటించ వలసిన నియమాల గురించి వివరించారు. ప్రతి సంవత్సరం కూడా శ్రీసిటీ లోని అన్ని కంపెనీల కు కూడా లోకల్ పోలీసులు మరియు అగ్నిమాపక సిబ్బంది కలిసి, వారి వారి సెక్యూరిటీ వాళ్ళకు తర్ఫీదు ఇచ్చి, వారితో ఒక స్పెషల్ టీమ్స్ ను తయారు చేసి, ఇలాంటి మాక్ డ్రిల్ ను నిర్వహిస్తూ వారికి ప్రమాదాల పై అవగాహన కల్పిస్తున్నారు.. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు అన్ని డిపార్ట్మెంట్ల వారికి తెలిపుతూ, అందరి సహకారం తో ఎలాంటి నష్టం జరగకుండా చేపట్టే చర్యలు గురించి వివరించారు.. ప్రమాదం లో ఎవరైనా నడవలేని వాళ్ళు వున్నట్లు అయితే క్యూ ఆర్ టీ టీం ద్వారా వారిని వెంటనే తీసుకొని ప్రథమ చికిత్స చేయాలన్నారు.అంతేకాకుండా వెంటనే పోలీస్ సిబ్బందికి, రెవెన్యూ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి కంపెనీ కు ఫైర్ ఫైటర్ టీం ను మరియు రెస్క్యూ టీం ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ప్రమాదాన్ని తగ్గించుకునే చర్యలు తీసుకోవాలన్నారు. ఫైర్ సంఘటన ఉంటే కార్బన్ మోనాయాక్సైడ్ ను ఉపయోగించడంతో పాటు నీటిని కూడా ఉపయోగించుకోవాలన్నారు.పై కార్యక్రమం లో శ్రీసిటీ సిఐ శ్రీనివాసులు, ఎస్ ఐ హరి ప్రసాద్ లు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ క్రైమ్ ల గురించి, రోడ్డు ప్రమాదాలను జరగకుండా పాటించవలసిన జాగ్రత్త ల గురించి మరియు కార్మిక చట్టాల గురించి అవగాహన కల్పించారు.

# "రైతుల ప్రయోజనాల కోసమే ధాన్యపు కొనుగోలు కేంద్రాలు"

ఇందుకూరుపేటలో కొనుగోలు కేంద్రాన్ని

ప్రారంభించిన జిల్లా సహకార బ్యాంక్ అధికారి "గురప్ప'

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 14



రైతుల ప్రయోజనాల కోసమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా సహకార బ్యాంక్ అధికారి గురప్ప తెలిపారు. శుక్రవారం ఆయన ఇందుకూరుపేటలో ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిఒచారుఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని బయట మార్కెట్లో తక్కువ ధరకు అమ్ముకోకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల ద్వారా లబ్ది పొందాలని సూచించారు. ఏడిఏ రాజకుమార్ మాట్లాడుతూ ఇందుకూరుపేట సబ్ డివిజన్లో మొత్తం 35 ధాన్యపుకొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సాధారణ ధాన్యం రకాలు క్వింటాల్ రూ 2300 ఏ గ్రేడ్ రకం రూ, 2320 సాధారణ రకాల పుట్టి ధర రూ 19720 ఉందన్నారు రైతాంగానికి రవాణా చార్జీలు గోని సంచులు ఇతర కూలీలు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు ఇందుకూరుపేటలో 12 తోటపల్లి గూడూరులో 14 ముత్తుకూరులో 9కొనుగోలు కేంద్రాలు ప్పాటు చేసినట్లు తెలిపారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రఘునాథరెడ్డి స్థానిక సాగునీటి సంఘం ఉపఅధ్యక్షులు స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బందిభక్తవత్సల నాయుడు రైతులు పాల్గొన్నారు

# ఆదర్శప్రాయుడు దామోదర సంజీవయ్య

**మాజీ ముఖ్యమంత్రి సంజీవయ్యకు కలెక్టర్ తో కలిసి గణ నివాళి ఎమ్మెల్యే**

**ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రన్న కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు**

స్వర్ణసాగరం సత్యవేదు

తిరుపతి జిల్లా సత్యవేదు నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ ముఖ్యమంత్రి జయంతి వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రెండవ సీఎం, తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య నేటి యువతకు ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశముల మేరకు మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 104వ జయంతి వేడుకలను శుక్రవారం తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేశ్వర్లు, జేసీ శుభం బన్సల్, అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలవేసి, కర్పూర హారతులతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన





సమావేశంలో ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండవ సీఎంగా, తొలి దళిత ముఖ్యమంత్రి సంజీవయ్య కావడం తమకంతా గర్వకారణమన్నారు. సంజీవయ్య సేవలను గుర్తించి ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించే అవకాశం కల్పించిన మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.30 ఏళ్లలోనే సంజీవయ్య ఎమ్మెల్యేగా, కేంద్ర మంత్రిగా, రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ఉన్నత స్థానాలకు చేరుకున్న మహోన్నత వ్యక్తి అని అభివర్ణించారు. 1976 లో సంజీవయ్య అన్న కుమారుడు దామోదర మునస్వామి ఆధ్వర్యంలో తాము పుత్తూరులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గుర్తు చేసుకున్నారు. నీతి, నిజాయితీ, ఉన్నత విలువలే ఆయనను అంతటి గొప్ప స్థానానికి చేర్చిందని ఎమ్మెల్యే వివరించారు. ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి పేదరికం, కులం అడ్డు కాదని నిరూపించిన ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, జేసీ శుభం బన్సల్ లు మాజీ ముఖ్యమంత్రి సంజీవయ్య పాలనలో చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి రవి మనోహరాచారి, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి విక్రమ్, పలువురు ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అగరంపల్లె ప్రభుత్వ పాఠశాల విద్యార్ధులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్





**కళ్లు దేవుడిచ్చిన అద్భుతమైన వరం వాటిని జాగ్రత్తగా సంరక్షించుకోవడం మన భాధ్యత**

**ఒక చిన్న పరీక్ష మీ భవిష్యత్తును కాపాడగలదు విద్యార్ధులు కంటి పరీక్షను నిర్లక్ష్యం చేయొద్దు**

**కంటి ఆరోగ్యం విద్యార్థులకు మొదటి విజయం**

**అంధత్వాన్ని నివారించడానికి కంటి పరీక్షనే ప్రథమ మెట్టు**

**తల్లిదండ్రులు తమ పిల్లల కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి**

**అంధత్వానికి నివారించడానికి తీసుకునే జాగ్రత్తలే విద్యార్ధుల జీవితానికి వెలుగుల బాట**

ఐరాల ,ఫిబ్రవరి 14 స్వర్ణ సాగరం

ఐరాల మండలం, అగరంపల్లె జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ అంధత్వ నివారణ సంస్థ అధ్వర్యంలో విద్యార్థులకు కంటి అద్దాలను పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ పంపిణీ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా అగరంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలకు చేరుకున్న పూతలపట్టు శాసనసభ్యులు కు విద్యార్థులు పుష్పాలు వెదజల్లుతూ అపూర్వ స్వాగతం పలుకగా, ఉపాధ్యాయులు దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

అనంతరం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో కంటి వైద్యులు సుమారు 400 మంది విద్యార్థిని, విద్యార్థులకు కంటి పరిక్ష నిర్వహించారు. ఇందులో కంటి లోపం కలిగిన 27 మంది విద్యార్థులకు స్థానిక శాసనసభ్యులు మురళీమోహన్ కంటి అద్దాలు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలలో భోదన విధానంను అడిగి తెలుసుకుని కంటి ఆరోగ్య ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కళ్లు మనకు దేవుడిచ్చిన గొప్ప వరం లాంటిదని, మనం ఈ అందమైన ప్రపంచాన్ని చూడటానికి, తెలుసుకోవడానికి నేర్చుకోవడానికి కంటి చూపు ఎంతో ముఖ్యమైనదని తెలియజేశారు. అయితే చాలా మంది కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల, అంధత్వం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని, దీనిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవడం, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని వివరించారు. తల్లిదండ్రులు తమ తమ పిల్లల కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులు తరగతిలో బోర్డు చూడలేకపోవడం, చదివే సమయాల్లో కళ్లకు ఒత్తిడి ఎక్కువ కావడం వంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తే, భవిష్యత్తులో మరింత పెద్ద కంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుందన్నారు. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తినడం, ఎక్కువ సమయం స్క్రీన్‌లను చూడకపోవడం, మరియు నిరంతరం కంటి పరీక్షలు చేయించుకోవడం ముఖ్యమని చెప్పారు. విద్యార్థులుగా మీరు మీ కంటి ఆరోగ్యం గురించి జాగ్రత్తలు తీసుకుంటే, చదువులో మరింత మంచి ఫలితాలను సాధించగలుగుతారని, కాబట్టి మీ కళ్ళను ఇప్పుడే జాగ్రత్తగా చూసుకోవాలని అంధత్వాన్ని నివారించడానికి తీసుకునే ముందస్తు చర్యలు విద్యార్థుల జీవితాన్ని వెలుగుల బాటలో నడిపిస్తుందన్నారు. కాబట్టి, ప్రతి విద్యార్థి ప్రతి ఏడాది కనీసం ఒకసారి కంటి పరీక్ష చేయించుకోవాలని, అలా చేస్తే మనం కంటి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడమే కాకుండా, అంధత్వాన్ని పూర్తిగా నిర్మూలించగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గిరిధర్ బాబు మరియు జాతీయ అంధత్వ నివారణ సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

# విధాన సభలో ప్రశ్నించే గొంతుకలు బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 : ఉద్యోగులకు లబ్ధి చేకూర్చడం కోసం బీజేపీ ప్రభుత్వం ఆదాయ పన్ను పరిమితిని 12 లక్షలకు పెంచిందని,దేశ ప్రజ లందరూ మోది, బీజేపీ ల వెంటనే ఉన్నారని,పార్లమెంటు సభ్యులు, జాతీయ ఓబీసి అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యక్రమంలో టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది.కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి హాజరైన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ ఓబీసి అధ్యక్షుడు లక్ష్మణ్ హజారయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డిలో కామారెడ్డి ఎమ్మెల్యేగా బీజేపీ పార్టీ అభ్యర్థి వెంకటరమణారెడ్డి గెలిచి చరిత్ర సృష్టించారన్నారు. తెలంగాణ లో ప్రజలు బీజేపీ పార్టీ వైపు ఉన్నారని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని ఆలోచించి గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పాల్గొని ఓటుని వేయాలన్నారు. భారతదేశం లో ఉన్న ప్రజలందరూ ప్రధానమంత్రి మోదీ వైపు ఉన్నారన్నారు. మొన్నటి కేంద్ర బడ్జెట్ సమాజ అభివృద్ధి కోసం తోడ్పటైం దన్నారు. మహిళలు స్వశక్తి కావాలని,చట్టసభలో రిజర్వేషన్లను ప్రకటించడం జరిగిందన్నారు.ఉద్యోగులు, ఉపాద్యాయులు,అద్యాపకులకి 12 లక్షల వరకు ఆదాయ పన్నును మాఫీ చేసిన ఘనత బీజేపీకి ఉందన్నారు. విధాన సభలో ప్రశ్నించే గొంతు ఎత్తడానికి బీజేపీ అభ్యర్థులయిన అంజిరెడ్డి, మల్క కొమురయ్యలను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీకాంత్, భరత్, నరేందర్, వేణు భరత్, సురేష్,బాల్ రాజు, సురేష్, అనిల్, భూపాల్, ప్రవీణ్, రమేష్, సంపత్, మరియు ఓటర్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.



# వాటరింగ్ డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 : ప్రతీ శుక్రవారం వాటరింగ్ డే కార్యక్రమాన్ని తప్పని సరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం స్థానిక కళాభారతి ముందుగల మొక్కలకు నీటిని పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతీ శుక్రవారం మొక్కలకు నీటిని పొయాలని, ముఖ్యంగా ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా నాటిన మొక్కలు, చెట్లకు నీటిని పోయాలనీ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని పార్క్ లు, మీడియన్, రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలకు వాటరింగ్ చేయాలని మున్సిపల్ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, ఏఈ శంకర్, ు పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపల్ పరిధిలో శానిటేషన్ పార్కులో నిర్వహణ కార్యక్రమాలు చేపట్టాలి



**– జిల్లా కలెక్టర్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 ( : కామారెడ్డి మున్సిపల్ పరిధిలో శానిటేషన్, పార్క్ లో నిర్వహణ, వాటరింగ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని పంచముఖి హనుమాన్ కాలనీ లోని పార్క్ ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. తొలుత పార్కు ను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, పట్టణంలో పార్కు లను అభివృద్ధి పరచాలని, పిల్లలు ఆదుకునేందుకు పరికరాలు ఏర్పాటు చేయాలని, ఓపెన్ జిమ్ లు ఏర్పాటుచేయాలని తెలిపారు. పార్క్ లలో మొక్కలు నాటి సంరక్షించాలని, గతంలో నాటిన మొక్కలకు వాటరింగ్ నిర్వహించాలని తెలిపారు. పార్కుల అభివృద్ధికి ఆయా వార్డుల్లోని వెల్ఫేర్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్ ల సహకారం తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ అధికారులు పార్కుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని, షేడ్ కోసం గ్రీన్ నెట్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ రోజు వారీగా నిర్వహించాలని, పట్టణంలో చెత్త కుప్పలు కనబడుతున్నాయని తెలిపారు. పట్టణాన్ని సుందరంగా ఉంచే విధంగా ప్రణాలికలు తయారు చేయాలని అన్నారు. మోడల్ పార్కు లను తయారు చేయాలని, పార్కు ల వద్ద విద్యుత్ బల్బ్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టణంలో మున్సిపల్ ద్వారా చేపడుతున్న శానిటేషన్ పనులు, వాటరింగ్, పార్కుల అభివృద్ధి పనుల వివరాలు రోజు వారీగా సమర్పించాలని తెలిపారు. అనంతరం పార్క్ లో కలెక్టర్ మొక్కను నాటి, నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, ఏఈ శంకర్, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులే.. ఉపాధ్యాయులుగా డాకూర్ లో స్వయంపరిపాలన దినోత్సవం




జోగిపేట, ఫిబ్రవరి 13 సంగారెడ్డి జిల్లా అందోలు మండలం డాకూర్ లోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల లోని వివిధ తరగతులలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులే...ఉపాధ్యాయులుగా, జిల్లా అధికారులుగా వ్యవహరించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గా విష్ణు వర్ధన్, ఆర్ జెడి గా సందీప్ కుమార్, డీఈఓ గా వైష్ణవి,ఎం ఈ ఓ గా ఫణీంద్ర, నోడల్ అధికారిగా రాహుల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నితిన్ శర్మ, వ్యవహరించగా మరి కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ ఎం చందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.జ్యోత్స్న , ఎన్. సంతోష్ కుమార్, ఎన్. స్వర్ణలత, కే.సుమన, ఎం. శివకుమార్, ఏ. సంతోష్ కుమార్, ఏ. నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండ ప్రాజెక్ట్ సాధనకై సిపిఐ ధర్నాను జయప్రదం చేయండి

## వెలిగొండ ప్రాజెక్టుకు 2000 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలి

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 14.

కనిగిరి: పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2000 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని అలాగే వెనుకబడిన ప్రాంతాలైనటువంటి పీసీ పల్లి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వై. రవీంద్రబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక దర్శి చెంచయ్య భవనం నందు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వై. రవీంద్రబాబు ఆధ్వర్యంలో వెలుగొండ ప్రాజెక్టుపై సిపిఐ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ వై.రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో 40 సంవత్సరాల నుండి తాగు, సాగునీరు వస్తున్నాయని కలలు కంటున్న ప్రజల ఆశలు కలగానే మిగిలిపోయాయి, ఎన్నికల సమయంలో నాయకులు మమ్మల్ని గెలిపించండి మేము మీకు నీళ్లు ఇస్తామని చెప్పి గెలిచిన తర్వాత చెప్పిన మాట ఇచ్చిన వాగ్దానాలు మరిచిపోయి వారి స్వార్ధ ప్రయోజనాలకు ప్రజల ఆశలపై నీళ్లు చల్లుతున్నారని ప్రకాశం జిల్లాకు సమృద్ధిగా నీరు అంది జిల్లా సస్యశ్యామలంగా ఉండాలంటే రేపు జరగబోయే అసెంబ్లీ బడ్జెట్లో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు రెండు వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని సిపిఐ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కనిగిరి ప్రాంతంలోని పునుగోడు, గొల్లపల్లి రిజర్వాయర్లను, అలాగే పామూరు మండలంలోని మోపాడు రిజర్వాయర్, పిసి పల్లి మండలంలోని పాలేటి గంగ రిజర్వాయర్, వెలిగండ్ల మండలంలోని గండి రిజర్వాయర్, లను అనుసంధానం చేసి వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈనెల 17వ తారీఖున జిల్లా వ్యాప్తంగా అన్ని డివిజన్లోనూ సిపిఐ పార్టీ తరఫున ధర్నాకు పిలుపునివ్వడం జరిగింది. ఈ ధర్నాలో భాగంగా ఈ నెల 17వ తారీకు సోమవారం కనిగిరి డివిజన్లోని ఆర్డీవో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుంది. ఈ ధర్నాను కనిగిరి ప్రాంత ప్రజలంతా జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ యాసిన్ మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పశ్చిమ ప్రకాశం జిల్లా వాసుల జీవనాడని ఈ ప్రాజెక్టు పూర్తయితే జిల్లా వాసులకు తాగు సాగునీటి సమస్య తీరుతుందని ఎదురుచూస్తున్న ప్రజలకు నిరాసే ఎదురవుతుందని త్వరితగతిన ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని అలాగే కనిగిరి ప్రాంతవాసులైనటువంటి కామ్రేడ్ గుజ్జుల ఎలమందరెడ్డి, కామ్రేడ్ పూల సుబ్బయ్య, కామ్రేడ్ కోటపాటి గురుస్వామి రెడ్డి, సానికొమ్ము కాశిరెడ్డి, కామ్రేడ్ రావులపల్లి చెంచయ్య, ఇంకా అనేకమంది కమ్యూనిస్టు మేధావులు, నాయకులు, కార్యకర్తలు పార్లమెంట్, శాసనసభ, చట్టసభలతో పాటు ప్రజా ఉద్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధించడం జరిగిందని కనిగిరి ప్రాంతంలోని పిసీ పల్లి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్ట్ పరిధిలోకి చేర్చాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ జిపి రామారావు మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ప్రకాశం జిల్లాతో పాటు కనిగిరి ప్రాంత వాసుల చిరకాల స్వప్నమని త్వరితగతిన ఈ ప్రాజెక్ట్ పూర్తిచేసి కనిగిరి ప్రాంత ప్రజలకు తాగు, సాగునీరు అందించే విధంగా అధికారులు కృషి చేయాలని ఈ నెల 17వ తారీకు సోమవారం కనిగిరి సబ్ డివిజన్ ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాను కనిగిరి ప్రాంత వాసులు జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం వెలుగొండ ప్రాజెక్ట్ సాధన కు సంబంధించిన గోడపత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్, సిపిఐ మండల కార్యదర్శి జి పి రామారావు, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐటీయుసి నాయకులు ఖాసిం పీరా, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్మెంబర్ పూర్ణచంద్ర రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్, ఆచారి తదితరులు పాల్గొనడం జరిగింది.




# దామోదరం సంజీవయ్య 105 వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

ఒంగోలు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 14:

రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక ఉద్దండుడు దామోదరం సంజీవయ్య అని జిల్లా ఎస్పీ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంజీవయ్య చిత్రపటానికి జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14వ తేదీన కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలోని పెద్దపాడులో జన్మించారని, దామోదరం సంజీవయ్య చదువులోనే గాకుండా సాహిత్య, సాంస్కృతిక రంగాలలోనూ రాణించారన్నారు. రాష్ట్ర మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా సేవలు అందించారని కొనియాడారు. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టా రన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు అరికట్టడానికి, ప్రజల ఇబ్బందులు తొలగించడానికి ఏ.సి.బి. వ్యవస్థని దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీలో స్థాపించారన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవలందిస్తూ ప్రజాహిత పాలన కోసం అనేక సంస్కరణలు అమలు చేశారని వివరించారు. ప్రజా సంక్షేమం అమలులో అందరి మన్ననలను పొందారన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన రాష్ట్రంలో గాజులదిన్నె, వరదరాజులు, పులిచింతల, వంశధార ప్రాజె క్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, వాటి నిర్మాణానికి దోహద పడ్డారని తెలిపారు. ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ (ఎస్పీ అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏ ఈ ఎస్ డి.బాలయ్య, డీపీఓ ఏ వో రామ్మోహన్, ఆర్ఐలు రమణా రెడ్డి, సీతారామరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ సి ఎం దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

కనిగిరి స్వర్ణ సాగరం ఫిబ్రవరి 14:



కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ దానియేలు జోసెఫ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి దామోదరం సంజీవయ్య చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్, హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్న కేశవులు పురపాలక సంఘం సిబ్బంది, మెప్మా సి ఎం ఎం కే రఘు, సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్ డాక్టర్ నాయబ్ రసూల్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బంగారు బాల్యం పై సమీక్షా సమావేశం

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 14.



కనిగిరి మండల పరిషత్ కార్యాలయంలో బంగారు బాల్యం, మిషన్ శక్తి సంబంధించిన టాస్క్ ఫోర్స్ కమిటి సమావేశం శుక్రవారం ఎం పి డి ఓ హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించి పలు అంశాలపై చర్చిచ్చారు. బడి ఈడు పిల్లలందరూ బడుల్లో ఉండాలని, బాల కార్మికులుగా కొనసాగారాదని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను డి ఎల్ డి ఓ శ్రీనివాస రెడ్డి ఆదేశించారు. బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా నివారణకు తీసుకున్న చర్యలు, ఆధార్ కార్డు నమోదు, బర్త్ సర్టిఫికెట్స్,0–18 సంవత్సరాల వనరబుల్ పిల్లల సర్వే పై సమావేశం లో సమీక్షించారు. వంద శాతం ఇన్స్టిట్యూషన్ డెలివరీలు ప్రోత్సాహించాలని సూచించారు. జెడ్ పి పి ఎం.కస్తూరి రెడ్డి, ఎం పి పి డి.ప్రకాశం మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు పిల్లలపై ప్రధానంగా దృష్టి సారిస్తూ వారిలో అక్షరాస్యత, ఆరోగ్యం, ఆర్థిక,సామాజిక సామర్థ్యాల పెంపుపై విస్తృత అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యం చేయడంలో ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఈ ఓ ఆర్ డి ఎం వి రామ్మోహన్ రెడ్డి, మండల విద్యాధికారులు సుబ్బారావు, నారాయణ రెడ్డి, సి డి పి ఓ సరోజిని, డి ఆర్ డి ఎ వెలుగు ఎ.పి.ఎం ఎం అశోక్,మండల సమాఖ్య అధ్యక్షురాలు కె. నాగ లక్ష్మి,పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ ఎం. రమేష్ బాబు, పోలీస్ పి వెంకట సుబ్బయ్య,ఐ సి డి ఎస్ సూపర్ వైజర్స్ పార్వతి, సుమతి, మల్లేశ్వరి, ధనలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బలు పడతాయి రాజా - దెబ్బలు పడతాయిరో....

అధ్యాపకుడు అసభ్య ప్రవర్తన

స్తంభానికి కట్టేసిన స్థానికులు

కురిచేడు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 14:



ప్రకాశం,కురిచేడు మండలం, పడమర నాయుడుపాలెం పంచాయతీలోని వీవై కాలనీలో శుక్రవారం ఓ ఘటన చోటు చేసుకున్నది. వేముల వెంకట రవికుమార్ అనే ఉపాధ్యాయుడు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నాడు. అదే పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తున్న మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా ఆ వంట మనిషిని చెప్పుతో కొట్టినాడు. విషయం తెలుసుకున్న ఆ గ్రామ పెద్దలు సదరు ఉపాధ్యాయుడిని నిలదీయగా మీరేంటి నాకు చెప్పేది అంటూ ఉపాధ్యాయుడు రవికుమార్ వారిపై ఎదురుదాడికి దిగాడు. గ్రామస్తులు చెప్పిన మాటలు ఉపాధ్యాయుడు రవికుమార్ ఎంతకూ వినకపోవడంతో విద్యుత్ స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేసి, అనంతరం స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఉపాధ్యాయుడిని పోలీస్ స్టేషన్ కు తరలించినారు. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి వస్త్రం నాయక్ పాఠశాలకు వెళ్లి జరిగిన ఘటనపై ఆరా తీశారు.

# జిల్లాస్థాయి అబాకస్ పోటీల్లో అవార్డులు పొందిన సిసింద్రీ, రేవంత్

విద్యార్థులను అభినందించిన శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 14.



అబాకస్ జిల్లా స్థాయి పోటీల్లో మొదటి బహుమతి విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో సీనియర్ జూనియర్ లెవలలో ఉత్తమ ప్రదర్శన అవార్డు పొందిన సి యస్ పురం మండలం వీ బైలు పంచాయితీ మైలుచర్ల గ్రామంనకు చెందిన బోధి ధర్మ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు కొండమల్లు సిసింద్రీ రేవంత్ లను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనలో ఉన్న మేధాశక్తిని వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు చక్కగా ఉపయోగపడతాయని చెప్పారు. జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి పోటీలలో చురుగ్గా పాల్గొని ఉత్తమ ప్రదర్శన నిర్వహించి అవార్డు పొందిన విద్యార్థులను అభినందించారు.

ప్రకాశం
ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9966555303

# ఉద్యోగ నియామకాలపై రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం ఉపసంహరించుకోవాలి

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 14.



కనిగిరి ప్రభుత్వ శాఖల్లో వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా భర్తీ చేయాలనే రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ తాతపూడి ప్రభుదాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా ఉద్యోగ నియామకాలు చేపడితే రిజర్వేషన్ కు తూట్లు పొడిచి, డబ్బు రాజకీయ పలుకుబడి ఉన్న వాళ్లకే ఉద్యోగాలు కట్టబెట్టే ప్రమాదం ఉందని, మెరిట్ అభ్యర్థులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని, అలా జరగకుండా ఉండాలంటే ప్రభుత్వమే ప్రత్యక్షంగా ఉద్యోగ నియామక ప్రక్రియ చేపట్టి ఆంధ్రప్రదేశ్ కార్పొరేట్ ఔట్సోర్సింగ్ సంస్థ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేయాలని డాక్టర్ ప్రభుదాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాలలో పారదర్శకత, సామాజిక న్యాయం అమలు చేయాల్సిన తెలుగుదేశం ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పజెప్పటం రాజ్యాంగ విరుద్ధమని, ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట అని ప్రభుదాస్ అన్నారు. ప్రభుత్వ నిర్వహణలో నడుస్తున్న ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ను ప్రైవేట్ ఏజెన్సీలకు కట్టబెట్టాలనే రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం పలు అనుమానాలకు తావిస్తుందని, ప్రభుత్వమే ఉద్యోగాల నియామకం చేపట్టి ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని డాక్టర్ తాతపూడి ప్రభుదాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# చెరువులో చేప పిల్లలను వదిలిన మంత్రి సత్య కుమార్ యాదవ్



జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 14:

ధర్మవరం చెరువులో పి ఎం ఎం ఎస్ వై పథకం ద్వారా ఉచితముగా చేప పిల్లలను వదిలిన ఆరోగ్య,కుటుంబ సంక్షేమ,వైద్య విద్య శాఖల మంత్రి సత్య కుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోత విధించిన బియ్యం వెంటనే ఇవ్వాలి


వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 14



ప్రభుత్వం చౌక ధాన్య దుకాణాల ద్వారా ఇస్తున్నటువంటి బియ్యం కోటాలో దాదాపు 25 శాతం ఈ నెలలో కోత విధించారు. కోత విధించిన బియ్యాన్ని వెంటనే సరఫరా చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన వాటిని ఇవ్వకుండా గాలికి వదిలేసి ప్రజలకు కష్టాలకు గురిచేస్తూ ఇవ్వవలసిన బియ్యం ఇతర వస్తువులు కోత విధించడం సరికాదని అన్నారు. అదేవిధంగా కార్డుదారులకు ఇవ్వవలసిన కందిపప్పు కూడా ఇవ్వడం లేదు. గర్భిణీ స్త్రీలు పిల్లలు బాలింతలు పౌష్టికాహారంలో అందించడంలో భాగమైన కందిపప్పు నూనె కూడా సరఫరా చేయలేదు, అయితే ఆన్లైన్లో సరఫరా చేసినట్లు నమోదు చేశారు ప్రభుత్వం వెంటనే స్పందించి కోత విధించిన బియ్యం కందిపప్పు నూనె ఇతర సరుకులను వెంటనే సరఫరా చేసి పేదలను న్యాయం చేయాలని ఆనందంగా రెడ్డి కోరారు.

# బంగారు బాల్యంపై మండల టాస్క్ ఫోర్స్ కమిటీ ఎంపిడిఓ బి.సురేష్



పామూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 14.

పామూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బంగారు బాల్యం పై ఎంపీడీవో బి.సురేష్ బాబు అధ్యక్షతన మండల టాస్క్ ఫోర్సు కమిటీ ఏర్పాటుకు సమీక్ష సమావేశం నిర్వహించి కమిటి ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో ఎంపీడీవో బి.సురేష్ తహాశీల్దార్ కేవీ రమణారావు ఎంఈఓ డివి సుబ్బారావు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు ఎం వి ఎస్ శివపార్వతి, పద్మజ, ఏపీఎం జి విద్యాసాగర్, కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, ఎన్జీవో షేక్ నాయబ్ రసూల్ హాజరైనారు. ఈ సమీక్ష సమావేశంలో 0–6 పిల్లల ఆధార్ కార్డు అప్డేషన్ ఇతర అంశాలపై చర్చించి తీర్మానించారు.


# మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావును కలిసిన ఎపిటీఎఫ్ నాయకులు



**సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 14:**

కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావును మండల ఎపిటీఎఫ్ నాయకులు శుక్రవారం శీలంవారిపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కదిరి పెద్దల్లుడు విష్ణు స్వరూప్ అకాలమరణం బాధాకరమని సానుభూతి వ్యక్తంచేశారు. అనంతరం విద్యారంగం అభివృద్ధికి ఎపిటీఎఫ్ సంఘం బలోపేతానికి తమసహకారం అందించాలని తెలిపి మండలంలో పాఠశాలల విలీన ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలని ఎమ్మెల్యేగా ఉన్నపుడు నియోజకవర్గ అభివృద్ధికి చేసినకృషి చారిత్రాత్మకమని అన్నారు. అదే విధంగా శీలంవారిపల్లెలో జూనియర్ కళాశాల ఏర్పాటుతో ఆర్థికస్థోమత లేక చదువు మానుకున్న పిల్లలకు ఉచితంగా స్వంతఖర్చుతో అన్నివసతులు కల్పించడం గొప్పవిషయమని తెలిపి పలువిషయాలు చర్చించారు. ఈ సందర్భంగా కదిరిబాబురావును కలిసినవారిలో ఎపిటీఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్, తోటశ్రీనివాసులు, జె.యస్. ఆనంద్ బాబు, జి.రామకృష్ణ, డి.సుబ్బారాయుడు, అహ్మద్, సీఆర్పీ సతీష్, రమేష్, పలువురు ఉన్నారు.

# కోవిలంపాడు కాలనీ లో విద్యుత్ సమస్య వెంటనే పరిష్కరించిన విద్యుత్ అధికారులు



**అభినందించిన రజ్జాబ్ బాషా**

**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 14.**

సి యస్ పురం మండల పరిధి లోని కోవిలంపాడు గ్రామం లో ముస్లిం కాలనీ కి వెళ్లే యల్ టి లైన్ ట్రాన్సఫార్మ్ కాలిపోవడం జరిగింది దీని వలన నిన్న రాత్రి ముస్లిం కాలనీ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పండింది. ఈ విషయాన్ని జే యల్ యం నారాయణ కు విషయం తెలియపరచగా వెంటనే ఇక్కడకు వచ్చి పరిశీలించి ట్రాన్సఫార్మ్ కాలిపోయింది అని చెప్పారు. ఈ సమస్య గురించి విద్యుత్ అధికారి (ఏ ఈ) రసూల్ కి, లైన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ కి ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ బాషా తెలియపరచడం జరిగింది. ఈ సమస్య పై ఏ ఈ రసూల్ లైన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ స్పందించి కనిగిరి నుండి రెండు ట్రాన్సఫార్మ్ లు తెప్పించి ఒకటి ముస్లిం కాలనీ లో ఇంకొకటి ఊరిలో బిగించారు విద్యుత్ సమస్య పై వెంటనే స్పందించిన ఏ ఈ రసూల్ లైన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ని జే ఎల్ యం నారాయణను గ్రామస్తులు ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిది షేక్ రజ్జబ్ బాషా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రత్యేక ఆధార్ శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

**ఎంపీడీవో సాయి మనోహర్**

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 14:**



ధర్మవరంమండల పరిధిలోని 9 గ్రామ పంచాయతీలలో ఈ నెల 18వ తేదీ నుండి 21వ తేదీ వరకు, తదుపరి 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలను నిర్వహిస్తు న్నట్లు ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రావులచెరువు గ్రామపం చాయతీ లోని గ్రామ సచివాలయం లో ఈనెల 18, 19 తేదీలు, మల్లా కాలువ, ధర్మపురి పంచాయతీలలో మల్లా కాలువ లో ఈనెల 20వ తేదీ, తుమ్మల అండ్ సుబ్బారావుపేట గ్రామపం చాయతీలకు తుమ్మల గ్రామ సచివాలయంలో ఈనెల 21వ తేదీ, గొట్లూరు-1 అండ్ 2 గ్రామ పంచాయతీలలో గొట్లూరు ఒకటిలో ఈనెల 24వ తేదీ, చికిచెర్ల గ్రామపంచాయతీలో ఈనెల 25వ తేదీ, కొనుతూరు, పోతుకుంట గ్రామపంచాయతీలలో పోతుకుంట గ్రామపంచాయతీలో ఈనెల 27వ తేదీ, రేగాటి పల్లి సీసీ కొత్తకోట గ్రామపంచాయతీలకు పోతుల నాగేపల్లి గ్రామ సచివాలయంలో ఈనెల 28వ తేదీన ఉంటుందని తెలిపారు. ప్రతి సచివాలయంలో జీరో నుండి 6 సంవత్సరాలు ఉన్నవారు ను ఎన్రోల్మెంట్ చేయాలని, ఐదు సంవత్సరాల నుండి 15 సంవత్సరాల మధ్య గల పిల్లలను తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# దామోదర్ సంజీవయ్య నిడారంపర జీవితం గడిపారు

**మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**

**పేద వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత**

**ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్ల ఏర్పాటు**

**బంజర భూములు అందించిన మహనీయుడు**

**కనిగిరిస్వర్ణ సంసారం, ఫిబ్రవరి14.**



కనిగిరి: దామోదర్ సంజీవయ్య ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రానికి, ఉద్యోగ ఉపాధ్యాయులకు పేద ప్రజలకు ఆయన అందించిన సేవలో విలువ కట్టలేని అని కనిగిరి ప్రముఖ న్యాయవాది మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం కనిగిరిలోని దామోదర సంజీవయ్య 104వ జయంతిని పురస్కరించుకొని సుగుణమ్మ సెంటర్ వద్ద దళిత, బహుజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి అనేక విదుదలకు ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించడంలో తనకంటూ ముద్ర వేసుకున్న ఏకైక దళిత ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య అని అన్నారు. ఈ క్రమంలో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాలవరయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు బంజర భూములను పంచిపెట్టి వారికంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీలో అనేకులు ఆయన మీద ధనికులని చెప్పి వారికి ముఖ్య మంత్రి పదవి ఈ రాష్ట్రంలో రాకుండా చేయడంలో కీలక పాత్ర పోషించినప్పటికీ అప్పటి ప్రధాని వారి ఇంటికి ఒక దూతను పంపించి వారి జీవన స్థితిగతులను పరిశీలించి కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పదవిని ఇవ్వటం జరిగిందని వారి జీవనము నిడారం బరమని వారు నిరుపేద కుటుంబం కి చెందిన వారిని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సానికొమ్ము తిరుపతి రెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, బీసీ సంఘ నాయకులు చింతలపూడి వెంకటేశ్వర్లు, మాలల ఐక్యవేదిక నాయకులు శాంతరాజు, ఆర్ఎంపి శేఖర్, దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, అఖిలభారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్ యర్రజాల బాల నారాయణ, సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, సర్పంచులు కూడలి దశరథ దమ్ము వెంకటయ్య, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కార్యదర్శి కోటికల బాలబాదుర్ల, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు చెరుకూరి చిన్న కాశయ్య, ఉపాధ్యాయులు ఆలూరి సిల్వకుమార్, కుడారి రామ్మోహన్, కలుకూరి వెలుగొండయ్య, స్వర్ణ యానాది, కుందుర్తి వెంకటేశ్వర్లు, మురహరి వెంకటేశ్వర్లు, బడుగు జనార్ధన్, నోసిన రోజయ్య, వేము వెంకయ్య, పగడాల చక్రి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 14:**



ధర్మవరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యతనిస్తూ, నలుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం ధర్మవరంలో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ,'ప్రజల సంక్షేమం అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ముద్రమైన అంశం. ప్రభుత్వానికి, ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, ఆరోగ్య సేవలు అందించడంలో కేటాయించిన నిధులు సానుకూలంగా వినియోగిస్తున్నాం. కూటమి ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యతగా ఉంది' అని తెలిపారు. అలాగే, వైద్య సహాయం, ఆరోగ్య సేవలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో పాజిటివ్ మార్పులు తీసుకువచ్చాయని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఎప్పటికప్పుడు సహాయ చర్యలు తీసుకుంటామని అని చెప్పారు. చెక్కులను అందుకున్న ప్రజలు మంత్రి సత్య కుమార్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వ కార్యక్రమాలను అందరికీ చేరవేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనని అభినందించారు.

# గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి



**మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప**

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 14:**

గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తప్పక తీసుకోవాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని దుర్గా నగర్ లో గల అర్బన్ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారాన్ని భుజించాలని, వైద్య చికిత్సలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలని తెలిపారు. కుటుంబ సభ్యులు కూడా గర్భిణీ స్త్రీల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతగా పట్టణంలోని లయోలా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరెస్పాండెంట్ శంకర్ నాయుడు నిర్వహించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జగ్గా వేణుగోపాల్ కార్యదర్శి మంజునాథ్ కోశాధికారి చంద్రశేఖర్, సభ్యులు సాయి ప్రసాద్, జగ్గా నాగరాజు, రమేష్ రాజు ప్రకాష్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ హుండీలెక్కింపులో ఏవో నరసింహారాజు ఏకపక్ష ధోరణి

**విలేకరులకు సమాచారం ఇవ్వకుండానే హుండీ లెక్కింపు**

**ఉత్సవ కమిటీ చైర్మన్ సరైన వివరాలు కోరినా ససేమీరా అన్నారట**

**అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 14:**



మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన హేమావతి గ్రామంలో వెలసిన శ్రీ హేంజేరు సిద్దేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం హుండీని లెక్కింపు చేశారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో గతంలో మాదిరి కనీసం గ్రామస్తులు, అధికార పార్టీ నాయకులు, సెక్యూరిటీ నిమిత్తం వచ్చే పోలీసులు, మాధ్యమా మిత్రులు, లేకుండానే లెక్కింపు చేయడం ఏవో నరసింహారాజు ఏకపక్ష ధోరణికి నిదర్శనమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ దేవాదాయ ఆదాయ మరియు వ్యాయాల మధ్య సాగే మనుగడకు కేవలం నిమిత్తం మాత్రమే ప్రభుత్వ అధికారులు పాటించి తీరాలని, ఇలాగే కొనసాగితే ఆలయ హుండీ లెక్కింపులో అవకతవకలు జరిగే అవకాశం పుష్కలంగా కనబడుతోందని నిదర్శనంగా కనబడుతోంది. ఈ విషయంపై ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ విలేకరులకు సమాచారం ఇవ్వాలని తెలిపిన కూడా ఏదో ఒక సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులో మెసేజ్ పెట్టానని సాకు చెప్పారని సమాచారం. ఏది ఏమైనాప్పటికీ శుక్రవారం హుండీ లెక్కింపు వీరు ఏమి వివరాలు చూపితే అందుకు గంగెద్దుల తీసుకున్న లెక్కింపు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 2,11,790/- రూపాయలు ఉన్నట్లు ఏవో నరసింహారాజు, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడు తెలిపారు.

# చేనేత సమస్యలను పరిష్కరించాలని ఆరోగ్యశాఖ మంత్రి కి చేనేత కార్మిక సంఘం వినతి



**జిల్లా అధ్యక్షులు పోలా లక్ష్మీనారాయణ**

**జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ**

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 14:**

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలా లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బుడగ వెంకటనారాయణ లు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం ధర్మవరంలో చేనేత పరిశ్రమ, ఈ పరిశ్రమలు నమ్ముకున్న చేనేత కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని వారు తెలిపారు. చేనేత కార్మికులకు ఎన్నికల హామీలైన నేతన్న నేస్తం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. జిల్లా చేనేత జౌళి శాఖ కార్యాలయమును ధర్మవరంలో ఏర్పాటు చేయాలని, చేనేత కార్మికులకు హెల్త్ కార్డు ద్వారా వైద్య సదుపాయం కల్పించాలని, 11 రకాల చేనేత ఉత్పత్తుల రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, ఆదరణ పథకాన్ని పునరుద్ధించి వృత్తి పరికరాలను సబ్సిడీలతో పంపిణీ చేయాలని, చేనేత ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, చేనేతలకు ప్రత్యేక బ్యాంకులను ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలను తొందరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. చేనేతకు రాష్ట్ర బడ్జెట్లో 1000 కోట్లు కేటాయించాలని, చేనేతలకు మూడు సెంట్లు స్థలము ఇచ్చి, పక్కా ఇండ్లు వర్క్ షెడ్డు ప్రభుత్వమే ఉచితంగా నిర్మించాలని తెలిపారు. రెండు లక్షల వరకు ముద్ర రుణాలు ఇస్తూ ఇచ్చిన ప్రతిసారి సబ్సిడీ ఇవ్వాలని తెలిపారు. స్పందించిన మంత్రి మాట్లాడుతూ మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి తగిన న్యాయం చేస్తానని వారు హామీ ఇచ్చారు. జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, ఆదినారాయణ, శ్రీనివాసులు, మంజుల బాల రంగయ్య, జిల్లా సహాయ కార్యదర్శి చెన్నంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# రైతు సేవ కేంద్రంలో ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలి

**వ్యవసాయ సహాయ సంచాలకులు ఎగ్గొని వెంకటరమణ**

**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 14.**



భూమి ఉన్నటువంటి ప్రతి రైతు రైతు సేవ కేంద్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని కనిగిరి వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎగ్గొని వెంకటరమణ తెలిపారు. ఈ రోజు చంద్రశేఖరపురం మండలంలోని రెరేగులచెలక గ్రామంలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం లో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమంను మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు (రె ), కనిగిరి ఎగ్గొని వెంకటరమణ మాట్లాడుతూ పొలం ఉన్నటువంటి ప్రతి రైతు తప్పనిసరిగా 11 రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు ఫార్మర్ రిజిస్టరీ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ అనేది భూమి కలిగిన ప్రతీ రైతుకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను, సులభతరం మరియు పారదర్శకంగా మరింత అందుబాటులోనికి తీసుకురావడం ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్టరీ పోర్టల్ నందు రైతు వివరాలు నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడి 11అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య అని తెలిపారు. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ, 0 వడ్డీ పంట రుణాలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన నష్టపరిహారము, పంటల బీమా, బిందు తుంపర్ల సేద్యం మొదలగు వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా ఏ పథకం రావాలన్నా కూడా తప్పనిసరిగా ఈ ప్రత్యేక గుర్తింపు సంఖ్య కావాలని తెలిపారు. కావున పొలం ఉన్నటువంటి రైతులు ఆధార్ నెంబరు, ఆధారు నెంబర్ కు లింక్ అయినటువంటి ఫోను నెంబరు, ఫోన్ మరియు పట్టాదారు పాస్ పుస్తకం లేదా 1 బి తీసుకొని మీకు దగ్గరలో గల రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్ళినట్లయితే ఫార్మర్ రిజిస్టరీ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అధికారులు మరియు రైతులు కలిసి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం గురించి అవగాహన ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి పావలి. శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు వి.చిరంజీవి, పి.అనూష, ఎం. వెంకటేశ్వర్లు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.




# వాలంటైన్స్ డే స్పెషల్... భయపెడుతున్న పోస్టర్

ఇండియన్ స్క్రీన్‌పై ఇంతవరకు ఎవరూ టచ్ చేయని ఓ ప్రయోగంతో సినిమా రాబోతోంది. అసలే ఇప్పుడు యంగ్ డైరెక్టర్లు అంతా కూడా కొత్త కాన్సెప్టులతో ఆడియన్స్‌ను మెస్మరైజ్ చేస్తున్నారు. మొహాలు కనిపించకుండా ట్రైలర్‌ను కట్ చేయడం అన్నది ఎలాంటి టెక్నీషియన్‌కు అయినా కష్టమే. అలాంటి ఓ విభిన్న ప్రయోగాన్ని 'రా రాజా' టీం చేసింది. శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ దర్శకత్వంలో 'రా రాజా' చిత్రం తెరకెక్కింది. ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా రా రాజా పోస్టర్ రిలీజ్ చేశారు. రోమాలు నిక్కబొడుచుకునేలా, వెన్నులో వణుకు పుట్టేలా కట్ చేసిన 'రా రాజా' ట్రైలర్‌ను ఇది వరకే అందరం చూశాం. ఒక్క యాక్టర్ ముఖం కూడా చూపించకుండా ట్రైలర్ కట్ చేసిన తీరు బాగుంది. శేఖర్ చంద్ర మ్యూజిక్, రాహుల్ శ్రీ వాత్సవ్ కెమెరా యాంగిల్స్‌తోనే అందరినీ భయపెట్టేశారు. ఇక వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ జనాల్లో మరింత ఆసక్తిని పెంచేసింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ మూవీ విడుదలకు సిద్దంగా ఉంది. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్లు ప్రకటించనున్నారు.



# ఓటీటీ బెస్ట్ యాక్టర్‌గా రాగ్‌మయూర్ నామినేట్ రాగ్ ఫ్యావరెట్ హీరోయిన్ ఎవరంటే..!

సివరపల్లి వెబ్ సిరీస్‌తో దూసుకుపోతున్న హీరో రాగ్ మయూర్ మరో ఘనతను సాధించారు. సెన్సేషనల్ హీరో అయిపోదామని కాకుండా... పాత్రల ఎంపికలో జాగ్రత్తపడుతూ, నటనలో రాటుదేలుతూ ఒక్కో మెట్టు ఎక్కుతున్న రాగ్ తాజాగా మరో అడుగు ముందుకేసారు. సివరపల్లి సిరీస్‌లో నటనకు గాను ఇంటర్నేషనల్ ఐకానిక్ బెస్ట్ యాక్టర్ ఓటీటీ తెలుగు అవార్డ్ కోసం నామినేట్ అయ్యారు. ఈ విషయాన్ని ఆయన స్వయంగా ట్విటర్‌లో వెల్లడించారు. దీంతో ఆయనకు ఫ్యాన్స్ అభినందనలు తెలియజేశారు. నటనపై ఆసక్తితో ఉన్నత చదువును పక్కన బెట్టి మరీ హీరో రాణిస్తున్నారు. అద్భుతమైన నటనతో సినీ లవర్స్‌కు దగ్గరవుతున్నారు. సినిమానే తన ప్రాణం, ప్రేక్షకులే నా దేవుళ్లు.. ప్రేక్షకులు లిచ్చిన ప్రేమ, వారి రుణం ఎన్నటికీ తీర్చుకోలేను అంటున్న వాలెంటైన్స్ డే సందర్బంగా హీరో రాగ్‌మయూర్‌తో స్పెషల్ చిట్ చాట్ రెండో భాగం. (చివరిది) మీకోసం!



# 'కన్నప్ప' కోసం అక్షయ్ రెండుసార్లు నో చెప్పినా


ఈ వేసవిలో టాలీవుడ్ నుంచి రాబోతున్న ఏకైక భారీ చిత్రం.. కన్నప్ప. రాజా సాబ్, విశ్వంభర లాంటి పెద్ద సినిమాలు వేసవి బరి నుంచి తప్పుకున్నట్లు కనిపిస్తుండడంతో ప్రేక్షకుల దృష్టి 'కన్నప్ప' మీదికి మళ్లుతోంది. మామూలుగా మంచు విష్ణు సినిమా అంటే అంత హైప్ ఉండేది కాదు కానీ.. ఇందులో ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్ లాంటి బిగ్ స్టార్స్ నటిస్తుండడం.. ఏకంగా వంద కోట్లకు పైగా బడ్జెట్లో సినిమా తెరకెక్కడం.. క్లాసిక్ మూవీ అయిన 'భక్త కన్నప్ప'కు మోడర్న్ అడాప్షన్ కావడంతో దీనిపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రం కోసం విష్ణు ఇంతమంది పెద్ద స్టార్లను ఒప్పించడం విశేషమే. ఐతే మిగతా వాళ్ల సంగతేమో కానీ.. అక్షయ్ కుమార్‌ను శివుడి పాత్రకు ఒప్పించడానికి మాత్రం విష్ణు చాలానే కష్టపడ్డాడట. ఒక ఇంటర్వ్యూలో విష్ణు మాట్లాడుతూ.. అక్షయ్ 'కన్నప్ప'లో శివుడి పాత్రను రెండుసార్లు తిరస్కరించినట్లు వెల్లడించాడు. కానీ మూడో ప్రయత్నంలో ఒక పెద్ద డైరెక్టర్ ద్వారా రాయబారం నడిపి.. తన పాత్ర గురించి బలంగా చెప్పి ఒప్పించినట్లు విష్ణు తెలిపాడు. ఆ డైరెక్టర్ ఎవరన్నది విష్ణు వెల్లడించలేదు. ఈ తరానికి శివుడి పాత్ర గొప్పదనం గురించి చూపించడానికి మీరే సరైన వారని చెప్పి అక్షయ్‌ని ఒప్పించినట్లు విష్ణు తెలిపాడు. నిజానికి అక్షయ్ ఓకే కావడానికి ముందు ఈ సినిమాలో శివుడి పాత్రను ప్రభాస్ చేస్తాడని ముందు వార్తలు వచ్చాయి. ఐతే ప్రభాస్‌కు కథ చెప్పినపుడు తనకోసం శివుడి పాత్రనే దృష్టిలో ఉంచుకున్నప్పటికీ అతడికి వేరే పాత్ర నచ్చి తాను ఎంచుకున్నాడని విష్ణు గతంలో చెప్పాడు. ఆ పాత్ర గురించి సస్పెన్స్ ఇటీవలే వీడింది. రుద్ర అనే శివుడి దూత పాత్రను ప్రభాస్ ఇందులో పోషించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 25న 'కన్నప్ప' ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే.

# భాగ్యశ్రీ బోర్సేకు కీర్తి 'కాంత' కనకం

హిందీలో చేసిన రెండు సినిమాల కంటే... తెలుగులో నటించిన ఒకే ఒక్క చిత్రం 'మిస్టర్ బచ్చన్'తో భాగ్యశ్రీ బోర్సే కు సూపర్ క్రేజ్ వచ్చింది. ఆ సినిమా ఫ్లాప్ అయ్యింది కానీ ఒక వేళ హిట్ అయిఉంటే... అమ్మడు ఓవర్ నైట్ క్రేజీ హీరోయిన్ అయిపోయి ఉండేది. అయినా... ఇప్పుడు కూడా భాగశ్రీ బోర్సే క్రేజ్ కు కొదవ లేదు. తొలి చిత్రం పరాజయం పాలైనా... భాగ్యశ్రీ చేసిన అందాల విందుకు ఫిదా అయిన దర్శక నిర్మాతలు కొన్ని అవకాశాలు ఇచ్చారు. నిజానికి 'మిస్టర్ బచ్చన్' పాటలను చూసి చాలామందికి భాగ్యశ్రీ బోర్సే మీద గురి కుదిరింది. తప్పకుండా శ్రీలీల తరహాలో ఆరేడు ఛాన్స్ లు వస్తాయని అనుకున్నారు. కానీ ఆమెకు కేవలం రెండే అవకాశాలు దక్కాయి. అయితే... అవి ప్రాధాన్యం ఉన్న సినిమాలు కావడం విశేషం. రామ్ పోతినేని సరసన అతని 22వ చిత్రంలో భాగ్యశ్రీ నాయికగా నటిస్తోంది. దీనిని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. అలానే పాన్ ఇండియా మూవీ 'కాంత'లోనూ భాగశ్రీ బోర్స్ హీరోయిన్ గా చేస్తోంది. 'కాంత' సినిమాలో దుల్కన్ సల్మాన్ కథానాయకుడు. సెల్వమణి సెల్వరాజ్ దర్శకుడు. దీనిని రానా దగ్గుబాటి దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ దీనిని నిర్మిస్తున్నారు. 1950 నాటి మద్రాస్ నేపథ్యంలో 'కాంత' సినిమా తెరకెక్కుతోంది. రామ్ మూవీలో మహాలక్ష్మీగా ట్రెడిషనల్ లుక్ లో కనిపించబోతున్న భాగ్యశ్రీ బోర్సే... 'కాంత'లో అంతకు మించిన సంప్రదాయ బద్ధమైన పాత్రను చేస్తోంది. వాలెంటైన్స్ డే సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్ ను మేకర్స్ విడుదల చేశారు. ఈ రెండు సినిమాలు విడుదలైన మంచి ఆదరణ పొందితే... తెలుగులోనే కాదు దక్షిణాదిలోనూ భాగ్యశ్రీ బోర్సేను ఇక ఆపేవారు ఉండరు. రామ్ సినిమా మాట ఎలా ఉన్నా, 'కాంత' మూవీతో ఆమెకు కీర్తి, కనకం బాగానే దక్కుతాయనని టాలీవుడ్ టాక్. చూడాలి మరి అమ్మడి అదృష్టం ఎలా రాసి ఉందో!!




# ఆ 'డార్క్ నైట్' పూర్ణ విషయంలో ఏం జరిగింది



హీరోయిన్ పూర్ణ ఇప్పుడు వెండితెర కంటే బుల్లితెరకే ఎక్కువ ప్రాధాన్యమిస్తోంది. పలు టీవీ షోస్ లో సందడి చేస్తోంది. పెళ్ళి చేసుకుని పిల్లాడికి కూడా జన్మినిచ్చిన పూర్ణ గత యేడాది మహేశ్ బాబు నటించిన'గుంటూరు కారం' మూవీలోని ఓ సాంగ్ లో మెరుపులా మెరిసింది. ఇదిలా ఉంటే పూర్ణ నటించిన కొన్ని సినిమాలు ఇప్పటికీ సెట్స్ మీద ఉన్నాయి. అవి నిదానంగా జనం ముందుకు వస్తున్నాయి. అందులో ఒకటి 'డెవిల్' ఇది గత యేడాది ఫిబ్రవరిలో తమిళంలో విడుదలైంది. ఇప్పుడు దానిని 'డార్క్ నైట్' పేరుతో తెలుగులో రిలీజ్ చేయబోతున్నారు. పూర్ణ ప్రధాన పాత్ర పోషించిన ఈ మూవీలో ఆమె సరసన త్రిగుణ్ హీరోగా నటించాడు. ఆదిత్ అరుణ్ పేరుతో పలు చిత్రాలలో నటించిన త్రిగుణ్ ఎక్కువగా కాన్సెప్ట్ ఓరియంటెడ్ మూవీస్ కే ప్రాధాన్యం ఇస్తుంటాడు. ఇది కూడా అదే తరహాలో తెరకెక్కిన హారర్ మూవీ. విధార్థ్, సుభాశ్రీ రాయగురు ఇతర ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాను పటోళ్ళ వెంకట రెడ్డి సమర్పణలో సురేశ్ రెడ్డి కొవ్వూరి తెలుగువారి ముందుకు తీసుకొస్తున్నారు. ఈ ఎమోషనల్ థ్రిల్లర్ ను జి.ఆర్. ఆదిత్య డైరెక్ట్ చేశాడు. తొలికాపీ సిద్ధమైన 'డార్క్ నైట్' మూవీ టీజర్ ను తాజాగా ప్రముఖ దర్శకుడు వి.వి. వినాయక్ విడుదల చేశారు. ఈ సినిమాలోని పాటలను సోనీ మ్యూజిక్ సంస్థ రిలీజ్ చేస్తోంది. టీజర్ రిలీజ్ సందర్భంగా నిర్మాత సురేశ్ రెడ్డి మాట్లాడుతూ, "తెలుగులో వచ్చిన 'అవును, అవును -2' చిత్రాలలో పూర్ణ అద్భుతమైన నటన కనబర్చింది. ఈ సినిమాలో కూడా ఆమె నటన హైలైట్ గా ఉంటుంది. ఈ ఎమోషనల్ థ్రిల్లర్ ను తమిళ రచయిత, దర్శకుడు జి.ఆర్. ఆదిత్య చాలా బాగా తెరకెక్కించారు. నాలుగు ప్రధాన పాత్రల చుట్టూ ఈ కథ సాగుతుంది. తెలుగువారికి ఈ సినిమా తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉంది. మార్చి నెల ద్వితీయార్ధంలో ఈ సినిమాను విడుదల చేయబోతున్నాం" అని అన్నారు.